

28న డోంగ్లిలో ఇసుక వేలం

మద్నూర్, డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి) : డోంగ్లి మండలంలో అక్రమంగా నిలువ చేసిన ఇసుకను వేలం వేసి విక్రయించనున్నట్లు తహసీల్దార్ తెలిపారు. ఈనెల 21 డోంగ్లి మండలంలోని సిర్పూర్, పెద్ద టాక్లీ గ్రామ శివారులో అక్రమంగా నిలువ చేసిన ఇసుకను మండల గిర్దావర్ పంచుల సమక్షంలో సీజ్ చేశారని, ఆ ఇసుక సుమారు 15నుంచి 20 ట్రాక్టర్ల వరకు ఉంటుందని తెలిపారు. ఆ ఇసుకను ఈనెల 28 తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో వేలం వేసి విక్రయించనున్నట్లు తహసీల్దార్ రేణుక చౌహాన్ వెల్లడించారు. ఆసక్తి గలవారు వేలంపాటలో పాల్గొనాలని ఈ సందర్భంగా సూచించారు.



కస్తూర్బాలో చన్నీటి స్నానాలు!

- బాలికల విద్యాలయంలో నిర్లక్ష్య ధోరణి
- పరికరాలు ఉన్నా వినియోగించుకోని వైనం

7

సాగుభూములకే రైతు భరోసా!



- సంక్రాంతికి పెట్టుబడి సాయం అందిస్తామని రాష్ట్ర సర్కారు ప్రకటన
- యాసంగిలో రైతులకు కాస్త ఊరట
- పంటలు సాగుచేయని భూములకు భరోసా ఇవ్వబోమన్న ప్రభుత్వం
- పీఎంకిసాన్ నిధి మార్గదర్శకాలను భరోసాకు అమలు చేసే యోచన
- ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, ఐటీ చెల్లింపుదారులకు భరోసా లేనట్లే..
- పదెకరాల వరకే పెట్టుబడి సాయం ఇవ్వాలని డిమాండ్
- జిల్లాలో 3.04 లక్షల మందికి రైతుబంధు
- సాగు భూములు 5.20లక్షల ఎకరాలు
- సాగులో లేనివి లక్ష ఎకరాల వరకు

రైతు భరోసా
ప్రతి ఏటా
₹15000 (రైతులు, కౌలు రైతులకు)
₹12000 (వ్యవసాయ కూలీలకు)
వరి పంటకు ₹500 బోనస్



కామారెడ్డి, డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి తర్వాత యాసంగి సీజన్‌కు సంబంధించి సాగులో ఉన్న భూములకే రైతుభరోసా పెట్టుబడి సాయాన్ని అందిస్తామని రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ఇటీవల అసెంబ్లీలో ప్రకటించారు. ఈ నేపథ్యంలో రైతుభరోసాపై సాగుచేయని భూముల రైతుల్లో ఆందోళన నెలకొంది. ఇకపై సాగుచేయని భూములకు పెట్టుబడి సాయం అందే ప్రసక్తి లేదు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం బీడు భూములు రాళ్లురప్పలు ఉన్న సాగులో లేని భూములకు సైతం రైతుబంధు ఇవ్వడంతో ప్రజాధనం వృథా అయిందని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. ఈనేపథ్యంలో సాగుచేసే భూములకు మాత్రమే ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పీఎంకిసాన్ నిధి మార్గదర్శకాలను రైతుభరోసాకు వర్తింపచేసేందుకు కసరత్తు చేస్తోంది. దీంతో ప్రభుత్వ ఉద్యోగులు,ఐటీ చెల్లింపుదారులు, డాక్టర్లు,లాయర్లు తదితర వర్గాలకు రైతుభరోసా నిలిపివేసే యోచనలో ప్రభుత్వం ఉంది. ప్రస్తుతం జిల్లాలో 5.20 లక్షల ఎకరాల భూముల్లో పంటలు సాగవుతుండగా లక్ష ఎకరాల వరకు సాగులో లేని భూములు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వీరికి సైతం రైతుబంధు అందుతూ వచ్చింది. జిల్లావ్యాప్తంగా 3.04లక్షల మందికి రైతుబంధు పథకం అమలు అవుతూ వచ్చింది.

• 5.20లక్షల ఎకరాలలో సాగుభూమి

జిల్లాలో కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ డివిజన్‌ల పరిధిలో సుమారు 9లక్షల ఎకరాలకు పైగా వ్యవసాయ, రెవెన్యూ, అటవీ, ప్రభుత్వ పారిశ్రామిక తదితర భూములు ఉన్నాయి. ఇందులో సాగులో ఉన్న వ్యవసాయభూమి 5.20లక్షల ఎకరాలలో ఉండగా సాగుకు అనుకులంగా లేని భూములు లక్ష ఎకరాల వరకు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అయితే రైతుబంధు పేరిట సాగులో లేని భూములకు సైతం లబ్ధిచేకురిందని కాంగ్రెస్ ప్రభుత్వం సర్వే చేయించింది. ప్రత్యేక యాప్ ద్వారా సర్వే చేశారు.అందులో గుట్టలు, కొండలు, రోడ్లు, బంజారు భూమి, రియల్ వెంచర్‌లు తదితర ఆప్షన్లు ఉన్నాయి. ఈ క్రమంలో జిల్లాలో దాదాపు 12వేల ఎకరాల భూమి సాగులో లేదని గుర్తించారు. అందులో అధికశాతం రియల్ ఎస్టేట్ వెంచర్‌లు, కొండలు,బంజార్ భూములు ఉన్నాయి. ఆన్‌లైన్‌లో జీపీఎస్ ద్వారా మార్కింగ్ చేశారు. ఇక మీదట వీటిని వ్యవసాయ అధికారులు చూసినప్పుడు అది సాగుభూమా ఇతరత్రా అనేది స్పష్టంగా తెలుస్తుంది. సాగుభూమి అయితే రైతులకు ఎలాంటి ఇబ్బంది ఉండదు.

• సంక్రాంతి నుంచి రైతుభరోసా

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక గత యాసంగి సీజన్‌లో రైతుబంధు ప్రకారమే పెట్టుబడిసాయాన్ని అందజేసింది. ఎకరాన రూ.5వేలు పెట్టుబడి సాయాన్ని అందించింది. అయితే రైతుబంధు పథకాన్ని కాస్త రైతు భరోసాగా పేరు మార్చింది. ఈ పథకం అమలు చేసేందుకు కొత్తనిబంధనలను పెట్టాలనే ప్రభుత్వం ఆలోచించింది. ఇందులో భాగంగా మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటుచేసి అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలు సేకరించింది. ఈ యాసంగి సీజన్‌లోంచి సంక్రాంతి పండుగ తర్వాత రైతులకు పెట్టుబడి సాయాన్ని అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే రైతుభరోసాను పదేకరాలలోపు ఉన్న రైతులకు ఇవ్వాలనే డిమాండ్‌కూడా ఉంది. బడా రైతులకు కాకుండా చిన్నసన్నకారు రైతులకు రైతుభరోసా ఇవ్వాలని

(తరువాయి 8వ పేజీలో...)





మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోట లక్ష్మికాంతారావ్

సర్వమతాలకు సమానమైన సంపూర్ణ రక్షణే ప్రజాప్రభుత్వ విధానం

- ఎమ్మెల్యే తోట లక్ష్మికాంతారావ్

పిట్లం, డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో సర్వమతాలకు సమానమైన సంపూర్ణ రక్షణ కల్పించడమే ప్రజాప్రభుత్వం విధానమని ఎమ్మెల్యే తోట లక్ష్మికాంతారావ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంగా నిర్వహిస్తున్న క్రిస్మస్‌వేడుకలను పిట్లంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటుచేశారు. ఎమ్మెల్యే తోట లక్ష్మికాంతారావ్ క్రిస్మస్ వేడుకలలో కేక్ కట్ చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్ను నవ్వు ప్రేమించినట్లు పొరుగువారిని కూడా ప్రేమించుమని క్రీస్తు ప్రబోధనాలలో సమస్త అంశాలు సంక్షిప్తమై ఉన్నాయన్నారు. విద్యావైద్యం విషయాలలో క్రిస్టియన్ మిషనరీలు ప్రభుత్వాలతో పోటీపడి నిరుపేదలకు సేవలు అందిస్తు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని అభినందించారు. సమాజ నిర్మాణంలో విద్యార్థులను ఓ బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దడంలో ఆదర్శంగా నిలబడ్డారని అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ రాయకులు సబ్ కలెక్టర్ కిరణ్మయి, నాయకులు మండల అధ్యక్షులు ఎఎంసి ఛైర్మెన్‌లు, నాయకులు పాల్గొన్నారు.

ప్రతీ సమస్యకు పరిష్కారం చూపేలా చర్యలు

- కలెక్టర్ ఆశీష్‌సాంగ్వాన్ • ప్రజావాణికి 84 ఫిర్యాదులు • ఓ వ్యక్తి పురుగుల మందుతో వచ్చాడని పుకార్లు
- ప్రతీ దరఖాస్తుదారుడి బ్యాగులు తనిఖీలు చేసిన పోలీసులు

కామారెడ్డి టౌన్, డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి): దరఖాస్తుదారుడు ఫిర్యాదు చేసే ప్రతీ సమస్యకు పరిష్కారం చూపేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 84 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. భూముల సమస్యలు, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు తదితర సమస్యలపై వచ్చిన దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించి ఆయా అధికారులకు పరిష్కారం చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే పనులను వేగవంతం చేయాలని ఎంపీడీఓలు సూపర్‌చెక్ చేయాలని తెలిపారు. కామారెడ్డి మున్సిపల్ ప్రాంతంలో సర్వే పనులు మందకొడిగా సాగుతున్నాయని సర్వేను వేగవంతం చేయాలని, దోమకొండ మండలంలో కూడా సర్వే వేగంగా చేపట్టాలని సూచించారు. సర్వేయర్స్ క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించాలన్నారు. అనంతరం జిల్లా పరిశ్రమల శాఖ ద్వారా ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీతో మాట్లాడుతూ జిల్లా ఇండస్ట్రియల్ టీప్రైడ్ కింద షెడ్యూల్ కులాల నలుగురికి రూ.11,99,333, ఏడుగురు షెడ్యూల్ తెగల వారికి రూ.21,58,351, ఒక ఫిజికల్ హ్యాండిక్యాప్డ్‌కు రూ.3,31,211 పెట్టుబడి రాయితీ మంజూరు ఆమోదించినట్లు తెలిపారు. తాడ్వాయి మండలం ఎండ్రియాల్ గ్రామానికి చెందిన బాణాల స్వరూప కూలిపని నిమిత్తం హైదరాబాద్‌లో పనిచేస్తుండగా ప్రజాపాలన దరఖాస్తుల సమయంలో అక్కడ దరఖాస్తుచేసింది. ప్రజాపాలన సమయంలో ఎక్కడ దరఖాస్తు చేశారో అక్కడే ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకోవాలని స్థానిక అధికారులు చెబుతున్నారని తమకు తగిన న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. అలాగే సదాశివనగర్‌మండలం ఉత్తునూర్‌కు చెందిన మండల అధికారులు ప్రభుత్వ భూమిలో నిర్మాణం చేపడుతున్న ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రతీసారి దరఖాస్తుచేయడంతోనే సరిపోతుందని పైగా గ్రామస్థాయి అధికారి ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు ఎలా చేపడుతారని ప్రశ్నించినందుకు తమ సొంత స్థలంలో ఇంటి నిర్మాణాలకు పర్మిషన్‌లు ఇవ్వడం లేదని సదరు అధికారిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు గ్రామస్థులు తెలిపారు. ఫిర్యాదుపై దరఖాస్తుదారుడికి ఎప్పటికప్పుడు సమాచారం

(తరువాయి 8వ పేజీలో...)



ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్

రైతుల భూములకు వేలం!

- బోర్లు, పంటల కోసం తాకట్టు పెట్టి రుణాలు తీసుకున్న రైతులు
- రుణాలు చెల్లించలేదని నసురుల్లాబాద్ సహకార సంఘం బ్యాంకు అధికారుల చర్యలు
- వాయిదాలు చెల్లించకలేక ఆస్తులు అమ్ముకుంటున్న రైతులు • పరిష్కారం చూపాలని ప్రభుత్వానికి వేడుకోలు

నసురుల్లాబాద్, డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి): సహకార సంఘాల రుణాలు చెల్లించని రైతుల భూములకు వేలం వేసే దిశగా నసురుల్లాబాద్ మండల సహకార సంఘం బ్యాంకు అడుగులు వేస్తోంది. తమ భూముల అభివృద్ధి, బోర్లు, పంటల భూములనే తాకట్టు పెట్టి నసురుల్లాబాద్ మండలంలోని మైలారం, నసురుల్లాబాద్, దుర్కి, నాచుపల్లి, మీర్జాపూర్, సొసైటీల పరిధిలో గల సహకార సంఘం బ్యాంకులో రైతులు రుణాలు తీసుకున్నారు. అయితే ఆ రుణాలను ఏడాదికి రెండు వాయిదాలుగా చెల్లించాల్సి ఉంది. కానీ ఆ సమయాల్లో బ్యాంకు అధికారులు కనీసం తమను అడగలేదని రైతులు ఆరోపిసున్నారు. లోన్ సమయం పూర్తైన పంట పొలాలను వేలం వేస్తున్నట్లు భూములలో ఫ్లెక్సీలను ఏర్పాటుచేశారు. తమ భూములను ఇతరులకు అమ్ముకున్న కూడా బ్యాంకు రుణాలు చెల్లించేస్థాయిలో లేకపోయినా గ్రామ పంచాయతీలో వేలంలో పెట్టారు. అందులో భాగంగానే నసురుల్లాబాద్ మండలంలోని అంకోల్ తండా గ్రామంలోని అనూష బాయి భూమిని వేలం నిర్వహించారు. గ్రామస్థుల సహకారంతో రూ.2లక్షలు చెల్లించి వేలం నుంచి 15రోజులు వాయిదా తీసు కొని, వేలాన్ని వాయిదా వేయాలని అధికారులను వేడుకున్నారు. కాగా 3లక్షల 58వేలు తీసుకున్న అనూషబాయికి నేడు రూ. 10లక్షల వరకు అప్పు చెల్లించాల్సి వస్తోందని, తమ భూమిని అమ్మినా అంత మొత్తం వచ్చే అవకాశం లేదని వాపోతోంది. ఇలా గ్రామాల్లోన్నా చాలా మంది రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

• పరువు కోసం..

తమ భూములు వేలానికి వేయడం ఒక వంతైతే.. గ్రామ పంచాయతీలో తమ కుటుంబాల పరువును బజారుకు ఈడుస్తున్నట్లు ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుటుంబాలను గ్రామ పంచాయతీలో కూర్చోబెట్టి

(తరువాయి 8వ పేజీలో...)



అంకోల్‌తండాలో భూమి వేలానికి పెడుతున్నట్లు పొలంలో ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ



నిజాంసాగర్

రోడ్డు వెడల్పు ఊసేదీ?

- నేటికీ ప్రారంభం కాని సెంట్రల్ లైటింగ్ పనులు
- పనులు చేపట్టడంలో కాంట్రాక్టర్ జాప్యం • పట్టించుకోని అధికారులు

7

ప్రమాదకరంగా విద్యుత్ తీగలు


- వంగిన స్తంభాలు.. భయాందోళనలో రైతులు
- పట్టించుకోని అధికారులు



7



• నాగిరెడ్డిపేటలో వరి నారుమళ్లు వేసుకున్న రైతులు



పోచారం ప్రాజెక్టు ప్రధాన కాల్వ గేట్ల వద్ద పుష్కలంగా ఉన్న నీరు

యాసంగి సాగుకు భరోసా!

- నిండుకుండలా పోచారం ప్రాజెక్టు • నీటితో కళకళలాడుతున్న ప్రాజెక్టు
- సాగుకు సిద్ధమైన రైతులు • వరి నారు మళ్లు వేసుకున్నరైతులు

నాగిరెడ్డిపేట, డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి): పోచారం ప్రాజెక్టు నిండా నీటితో కళకళాడుతోంది. యాసంగి పంట సాగుకు ఎలాంటి ఢోకా లేదని ఆయకట్టు రైతులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. పోచారం ప్రాజెక్టు పూర్తి నీటిసామర్థ్యం 1,464 అడుగులు (1.820 టీఎంసీలు) కాగా, ప్రస్తుతం ప్రాజెక్టులో 1462.89 అడుగులు (1.638 టీఎంసీలు)ల నీరు నిల్వ ఉంది. పోచారం ప్రాజెక్టు ద్వారా యాసంగి సీజన్‌లో ఒక సంవత్సరం నాగిరెడ్డిపేట మండలంలోని ఏ జోన్‌కు, మరో సంవత్సరం ఎల్లారెడ్డి మండలంలోని బీజోన్‌కు సాగు నీరు అందిస్తారు. గత సంవత్సరం 2023-24 యాసంగి సీజన్‌తో ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలోని ఎల్లారెడ్డి మండలం బీ జోన్ రైతులకు సాగు నీరు అందించగా, ప్రస్తుతం 2024-25 యాసంగి సీజన్‌లో ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలోని నాగిరెడ్డిపేట మండలంలోని ఏ జోన్‌కు నీటి పారుదల శాఖ అధికారులు సాగునీరు అందించను న్నారు. ఏ జోన్‌కు చెందిన డిస్ట్రిబ్యూటరీ 1 నుంచి 44 డిస్ట్రిబ్యూటరీ వరకు సాగు నీరు అందించనున్నారు. అధికారికంగా ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలోని ఏ జోన్ లో 6,994 ఎకరాల సాగు భూమలుండగా, బీ జోన్ పరిధిలో 3,806 ఎకరాల చొప్పున 10,800 ఎకరాల సాగు భూములున్నాయి. అనధికారికంగా మాత్రం ప్రాజెక్టు కింద సుమారు 20వేల ఎకరాల వరకు ఖరీఫ్‌లో పంటలు సాగవుతాయి. ప్రాజెక్టులో పుష్కలంగా నీరు నిల్వ ఉండటంతో ఆయకట్టు పరిధిలోని ఏ జోన్‌లోని 6,994 ఎకరాల సాగు భూములకు యాసంగిలో పంటల సాగుకు ఎలాంటి నీటి కొరతా ఉండదని ఎల్లారెడ్డి నీటి పారుదల శాఖ డీఈ వెంకటేశ్వర్లు తెలిపారు. ఇటీవలే ఆయకట్టు రైతులతో నీటి పారుదల శాఖ అధికారులు త్రైబంది సమావేశాన్ని నిర్వహించారు. మండల ప్రజాప్రతినిధులు, ఆయకట్టు రైతుల అభిప్రాయం మేరకు నీటి విడుదల తేదీన్ని అధికారులు ఖరారు చేశారు.

1న పోచారం నీటి విడుదల

యాసంగి పంటల సాగు కోసం పోచారం ప్రాజెక్టు నీటిని జనవరి 1న విడుదల చేస్తున్నట్లు ఎల్లారెడ్డి నీటిపారుదల శాఖ డీఈ వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల జరిపిన త్రైబందీ సమావేశంలో జనవరి 1న నీటి విడుదల చేసేందుకు నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ప్రాజెక్టు ప్రధాన కాలువ ద్వారా నీటిని విడుదల చేస్తారని పేర్కొన్నారు. యాసంగి పంటల సాగు కోసం ఐదు విడతల్లో ప్రాజెక్టు నీటిని అందించనున్నట్లు ఆయన తెలిపారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న వినయ్‌కుమార్‌రెడ్డి

ఆర్మూర్‌టౌన్, డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి) పట్టణంలోని పీవీఆర్ భవన్‌లో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జీ పి.వినయ్‌కుమార్‌రెడ్డి సోమవారం పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మంజూరైన సీఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సాయిబాబాగౌడ్, మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ షేక్‌మున్న, కౌన్సిలర్‌లు ఆకుల రాము, ఇట్టెడి నర్సారెడ్డి, శాల ప్రసాద్, ఇంతియాజ్, కొంతం మురళీ, తదితరులు పాల్గొనారు.

ఏర్గట్ల: మండలంలోని దోంచంద గ్రామంలోని గేనెరెడ్డి కాపు సంఘంలో అధనపు గదుల నిర్మాణానికి ఎస్డీఎఫ్ ద్వారా 10 లక్షలు మంజూరీ కాగా సోమవారం మండలంలోని కాంగ్రెస్ నాయకులు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. నిధుల మంజూరీకి కృషి చేసిన బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే గ్రామానికి చెందిన డబ్బ గంగుకి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి 48 వేలు మంజూరీ కాగా అట్టి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీసీసీ వైస్ చైర్మన్ శివన్నోల్ల శివకుమార్, బాల్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆడెం గంగాప్రసాద్, కమ్మర్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కొరిపెల్లి లింగారెడ్డి, పిఏసీఎస్ చైర్మన్ పెద్దకాపుల శ్రీనివాస్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు చిన్నోల్ల పెద్ద లింగారెడ్డి, ఆశిరెడ్డి హన్మంత్ రెడ్డి, పెద్దిరెడ్డి రవి, ఇప్ప గంగయ్య, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

వేల్పూర్: వేల్పూర్ మండలం పచ్చలనడ్కుడ గ్రామంలో లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్‌ఎప్ చెక్కులను సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి, బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ ముత్యాల సునీల్‌కుమార్ ప్రత్యేక చొరవతో తమ గ్రామానికి చెందిన తొమ్మిది మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ఆర్థిక సహాయం మంజూరైందన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు వరంలాంటిదన్నారు. అన్వేష్‌రెడ్డికి, సునీల్‌కుమార్‌కు కాంగ్రెస్ నాయకులతో పాటు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు గుడాల మోహన్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా వైస్ చైర్మన్ టక్కురి గంగాధర్, నెహ్రూ, నర్సారెడ్డి, నాయకులు సాయిరాం, కృపాల్, మండల బోజన్న, గడ్డల నర్సయ్య, అలీం, తదితరులు పాల్గొన్నారు.

మోర్తాడ్: మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ లో బాధిత కుటుంబాలకు మంజూరైన సీఎంఆర్‌ఎప్ చెక్కులను సోమవారం కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జీ ముత్యాల సునీల్‌కుమార్ బాధిత కుటుంబాలకు సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం మంజూరు చేయించారని, ఈ చెక్కులను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పుప్పాల అశోక్, ఎఎంసీ డైరెక్టర్ మహిపాల్‌రెడ్డి, అబ్దుల్ నవీద్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలు ముత్యాల సునీల్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస నాయకులు జైడి చిన్న గంగారాం, కొమిరె శ్రీధర్, జైడి పెద్ద గంగారాం, నసీరుద్దిన్, అంజాద్, తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరికి రెండు రోజుల సాధారణ జైలు

జక్రాన్‌పల్లి, డిసెంబరు23(ఆంధ్రజ్యోతి): మద్యం తాగి డయల్ 100 కాల్ చేసి పోలీస్ సేవలను దుర్వినియోగపర్చిన ఇద్దరు వ్యక్తులకు ఆర్మూర్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గట్టు గంగాధర్ వారికి రెండు రోజుల సాధారణ జైలు శిక్ష విధించినట్టు ఎస్సై సీహెచ్.తరుపతి తెలిపారు. సోమవారం ఎస్సై తెలిపిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. జక్రాన్‌పల్లి మండలం నల్లగుట్టకు చెందిన బానవత్ రవీందర్, గన్యతాండాకు చెందిన లకవత్ సురేష్‌లు మద్యం తాగిన మైకంలో డయల్ 100 ఫోన్ చేసి పోలీసుల విలువైన సమయాన్ని వృధా చేసినందున ఆర్మూర్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గట్టు గంగాధర్ వారికి రెండు సాధారణ జైలు శిక్ష విధించారని తెలిపారు. డయల్ 100 సేవలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, అవసర పరిస్థితుల్లో చేస్తే చర్యలు తప్పవన్నారు.

బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో పీవీ నర్సింహారావు వర్ధంతి



పీవీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

సుభాష్‌నగర్, డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి):ప్రపంచీకరణ నేపథ్యంలో సంస్కరణలతో దేశానికి సరికొత్త మార్గాన్ని నిర్దేశించిన దార్శనికుడు పీవీ నర్సింహారావు అని జడ్పీ మాజీ చైర్మన్, నుడా మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్, ప్రభాకర్‌రెడ్డిలు అన్నారు. జిల్లా కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం పీవీ నర్సింహారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకే ఒక్క తెలుగు వాడు భారత ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మకమైన సంస్కరణలకు బీజం వేశాడని అన్నారు. పీవీ నర్సింహారావు రాష్ట్ర మంత్రిగా, ముఖ్యమంత్రిగానే కాకుండా ప్రధాన మంత్రి పదవి చేపట్టారని అన్నారు. ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు కరిపె రాజు, చింతకాయల రాజు, తెలంగాణ శంకర్, అగ్గు సంతోష్, రమేష్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

మోపాల్:మాజీ ప్రధాని పీవీవర్ధంతి సందర్భంగా సోమవారం బోర్గాం (పి) గ్రామ చౌరస్తాలో ఉన్న విగ్రహానికి జడ్పీ మాజీ చైర్మన్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను ఈ సందర్భం గా కొనియాడారు. విఠల్‌రావు వెంట బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

● పీవీకి నివాళులర్పించిన రూరల్ ఎమ్మెల్యే

మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు వర్ధంతి సందర్భంగా సోమవారం బోర్గాం(పి) చౌరస్తాలో ఉన్న పీవీ విగ్రహానికి రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీవీ నర్సింహారావు దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, సొసైటీ చైర్మన్‌లు ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

బాధిత కుటుంబానికి బాసటగా సీఎం



భీమ్‌గల్‌లో మాట్లాడుతున్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి

భీమ్‌గల్ , డిసెంబరు23(ఆంధ్రజ్యోతి): తొక్కిసలాటలో మృతి చెందిన రేవతి కుటుంబానికి రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి బాసటగా నిలుస్తున్నారని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో మరణించిన రేవతి, గాయాల పాలైన మృతురాలి కుమారుడికి సీఎం రేవంత్‌రెడ్డి మానవత్వంతో బాసటగా నిలుస్తుంటే ప్రతిపక్షాలు తప్పుగా చిత్రీకరిస్తున్నాయని, ఇదీ వారికి సరైంది కాదని ఆయన అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండలాల అధ్యక్షుడు స్వామి, వెంకటేష్‌గౌడ్, ముత్యంరెడ్డి, వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యంరెడ్డి, వైస్‌చైర్మన్ నర్సారెడ్డి, పట్టణ అధ్యక్షుడు నర్సయ్య మాజీ అధ్యక్షుడు నాగేంద్రబాబు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చరణ్‌గౌడ్, మండల యూత్ ప్రెసిడెంట్ అవినాష్, మాజీ ఎంపీపీ కన్నె సురేందర్, జిల్లా ప్రధానకార్యదర్శి కుంట రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగాప్రసాద్, గోపాల్‌నాయక్, కల్పన, గంగ మణి, మహేష్, అశోక్,శివ,కలీం,జుబెర్,లింబాద్రి,సురేష్, పాల్గొన్నారు.

● శాంతికి నిదర్శనమే క్రిస్మస్

శాంతికి సంతోషానికి నిదర్శనమే క్రిస్మస్ పండగ అని రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని మెరిడియన్ ఫంక్షన్‌హాల్‌లో అధికారికంగా నిర్వహించిన సెమిక్రిస్మస్ వేడుకల్లో పాల్గొని మోహన్‌రెడ్డి క్రైస్తవ సోదరులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో పీడీ సాయాగౌడ్, తహసీల్దార్ మహమ్మద్ షబ్బీర్, వేల్పూర్, కమ్మర్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్‌లు ముత్యంరెడ్డి, పాలెపు నర్సయ్య, భీమ్‌గల్ మండల కాంగ్రెస్ నాయకుల స్వామి, నాగేంద్రబాబు, గంగాప్ర సాద్, చరణ్‌గౌడ్, ఆత్మరాం, భూమారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అర్ధరాత్రి యువకునిపై కత్తులతో దాడి



గాయపడ్డ షేక్‌జావిద్

ఆర్మూర్‌టౌన్,డిసెంబరు23(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని జిరాయత్ నగర్‌లో షేక్ జావిద్ అనే యువకునిపై పలువురు ఆదివారం అర్ధరాత్రి కత్తులతో దాడి చేశారు. స్థానికులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం పెర్కిట్‌లో నివాసముంటున్న షేక్‌జావీద్‌కు ఇటీవల జిరాయత్‌నగర్‌కు చెందిన అమ్మాయితో వివాహం నిశ్చయమైందని,దీంతో తరచూ కాలనీకి వస్తూ పోవడంతో కాలనీ లోని యువకులు సాహిద్, అబ్దుల్ మోహిద్, మహమ్మద్ రఫీక్‌లతో పాటు పలువురు కత్తితో పొడిచి చంపే ప్రయత్నం చేశారని తెలిపారు. దీంతో బాధిత కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్టు ఎస్‌హెచ్ వో తెలిపారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

కోటగిరి,డిసెంబరు23(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని కోటగిరి మండల ప్రత్యేక అధికారి ఎంఎ.అలీం హైమద్ సూచించారు. కోటగిరి మండల కేంద్రంలోని మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలను సోమవారం ఆయన తనిఖీ చేశారు. ఆయన వెంట ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ మహ్మద్ మొబిన్ తదితరులున్నారు.

నేడు వాహనాల వేలం

భీమ్‌గల్ , డిసెంబరు23(ఆంధ్రజ్యోతి): భీమ్‌గల్ ఎక్సైజ్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన ఒక వాహనాన్ని నేడు వేలం వేయనున్నట్టు ఎక్సైజ్ సీఐ వేణుమాధవ్ తెలిపారు. ఎక్సైజ్ సూపరిండెంట్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ వేలంలో ఆసక్తి గల వారు పట్ట కేంద్రంలోని ఎక్సైజ్ కార్యాలయంలో సంప్రదించాలని సీఐ తెలిపారు.

యువకుడి అదృశ్యం

కోటగిరి,డిసెంబరు23(ఆంధ్రజ్యోతి): రుద్రూరు మండలంలోని రాణంపల్లి గ్రామానికి చెందిన సున్నం యోగేష్(25)అనే యువకుడు అదృశ్యమైనట్లు రుద్రూరు ఎస్ఐ సాయన్న తెలిపారు. యోగేష్ ఈ నెల 21వ తేదిన తన ద్విచక్ర వాహనంపై బోధన్ వెళ్లి వస్తానని చెప్పి ఇంట్లో నుంచి వెళ్లాడు. రెండు రోజులైన తిరిగి రాకపోవడంతో అతని కోసం పలు ప్రాంతాలలో వెతికిన ఆచూకీ లభించలేకపోవడంతో యోగేష్ తండ్రి దత్తాత్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఫత్తేపూర్‌లో వ్యవసాయ విద్యుత్ బిల్లుల వసూళ్లు

ఆర్మూర్‌టౌన్, డిసెంబరు23(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఫత్తేపూర్ గ్రామంలో 614 వ్యవసాయ మోటార్ల విద్యుత్ బిల్లులు రూ.2లక్షల 33వేల 665 వసూలు చేసినట్లు ఏఈ మౌనిక తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ బిల్లు చెల్లించి రైతులు ఆదర్శంగా నిలిచారని ప్రతీ రైతుకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్‌ఇన్‌స్పెక్టర్ బాబురావు, లైన్‌మెన్ ఎండి.యుసుఫ్, బిల్‌కలెక్టర్‌లు బి.షద్రక్, నాగరాజు, పాల్గొన్నారు.

మతాలు వేరైనా మనమంతా భారతీయులమే



కేక్ కట్ చేస్తున్న పైడి రాకేష్ రెడ్డి

నందిపేట,డిసెంబరు23(ఆంధ్ర జ్యోతి): మతాలు వేరైనప్పటికి మనమంతా భారతీయులమేనని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. సోమవారం నందిపేట మండల కేంద్రంలోని జూడా చర్చ్‌లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న క్రిస్మస్ వేడుకల్లో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకెట అన్వేష్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. అనంతరం ఇద్దరు కలిసి క్రిస్మస్ వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ భారత దేశంలో అన్ని మతాలు, కులాల వారు జీవిస్తున్నారని, శాంతి స్థాపన కోసం ఏసుక్రీస్తు శ్రమించాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జూడా చర్చ్ నిర్వాహకులు సాల్మాన్ జాషూవా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంద మహిపాల్, నాయకులు దేగాం గంగారెడ్డి, పిప్పెర సాయరెడ్డి, దూడ వెంకటేష్, బీజేపీ నాయకులు గాండ్ల నర్సాగౌడ్, నాగ సురేష్, తారక, రాజు తదితరులు ఉన్నారు.

కొడిచర్లలలో 50ట్రాక్టర్ల ఇసుక డంప్ సీజ్

కోటగిరి,డిసెంబరు23(ఆంధ్రజ్యోతి): పోతంగల్ మండలంలోని కొడిచర్ల గ్రామంలో ఆదివారం రాత్రి అక్రమంగా నిల్వ చేసిన 50ట్రాక్టర్ల ఇసుక డంప్‌ను సీజ్ చేసినట్లు తహసీల్దార్ మల్లయ్య తెలిపారు. మంజీర నది నుండి రాత్రి వేళ ఇసుకను అక్రమంగా తరలించి డంప్ చేస్తున్నట్లు సమాచారం అందడంతో ప్రత్యేక టీమ్ డంప్‌ను సీజ్ చేసిందని తహసీల్దార్ తెలిపారు. అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సీజ్ చేసిన ఇసుకను ప్రభుత్వ అవసరాలకు అందిస్తామన్నారు.

అక్రమంగా మొరం తరలిస్తున్న జేసీబీ, ట్రాక్టర్ సీజ్

ముప్కాల్, డిసెంబరు23(ఆంధ్రజ్యోతి): బాల్కొండ మండలం బోదేపల్లి గ్రామంలో శనివారం రాత్రి అక్రమంగా మొరం తరలిస్తున్న జేసీబీ, రెండు ట్రాక్టర్‌లను సీజ్ చేసినట్టు బాల్కొండ ఎస్సై నరేష్ తెలిపారు. నిబంధనలకు విరుద్దంగా రాత్రి వేళల్లో వరదకాలువ నుంచి మొరం తరలిస్తున్న సమాచారం మేరకు తెలుసుకున్న పోలీసులు జేసీబీ, రెండు ట్రాక్టర్‌లను సీజ్ చేసి స్థానిక తహసీల్దార్‌కు అప్పగించినట్టు ఆయన పేర్కొన్నారు.

బోధన్‌లో దివ్యాంగుల వినూత్న నిరసన



దివ్యాంగుల వినూత్న నిరసన దృశ్యం

బోధన్‌రూరల్, డిసెంబరు23(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం దివ్యాంగులకు రూ.6వేలను చెల్లించాలని దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో సోమవారం బోధన్ మున్సిపల్ కార్యాలయం ఎదుట వికలాంగులు యోగాసనాలు వేస్తూ వినూత్న నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఏశాల గంగాధర్ మాట్లాడుతూ దివ్యాంగులకు 35కిలోల బియ్యాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గంపల శంకర్, నాయకులు సింగీతం రవి, బాయమ్మ, శివ, బొర్ర సాయిలు, ఉజ్మీర్, గోపాల్, గంగామణి, శ్రీకాంత్, సౌజన్య, గగన శ్రీ, గంగారాం, సాయిలు పాల్గొన్నారు.

ఘనంగా రైతు దినోత్సవం



ఉత్తమ రైతును సన్మానిస్తున్న దృశ్యం

ఆర్మూర్‌టౌన్,డిసెంబరు23 (ఆంధ్ర జ్యోతి): మండలంలోని అంకాపూర్ గ్రామంలో గంగాదేవి అసోసియేషన్ నిర్వహకుల ఆధ్వర్యంలో సోమవారం రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి పలువురు ఉత్తమ రైతులను పట్టుశాలువతో సన్మానించి వారి సేవలను ఆయన కొనియాడారు. దేశంలో రైతు లేనిదే రాజ్యం లేదని, రైతును రాజు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గంగాదేవి అసోసియేషన్ నిర్వహకుడు కె.వినోద్‌రెడ్డి, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ సల్ల మోహన్‌రెడ్డి, గుడిరెడ్డి రైతుసంఘం అధ్యక్షుడు అనంత్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప స్వామి ఆరట్టు మహోత్సవం

బోధన్‌రూరల్,డిసెంబరు23(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలో సోమవారం అయ్యప్ప స్వామి ఆరట్టు ఉత్సవం అంగరంగ వైభవంగా కొనసాగింది. అయ్యప్ప ఆరట్టు ఉత్సవాన్ని అయ్యప్ప సేవా ట్రస్టు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప ఆలయం నుంచి ఆరట్టు ఉత్సవాన్ని బోధన్ ఏసీపీ శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం అయ్యప్ప స్వామి ఆరట్టు ఊరేగింపు రాకాసిపేట్ పుర వీధుల గుండా పసుపు వాగు వద్దకు చేరుకుంది. ఉత్సవంలో అయ్యప్ప స్వాములు భక్తిపారవశ్యంతో నృత్యాలు, భజనలు చేశారు. కార్యక్రమంలో పట్టణ సీఐ వెంకట నారాయణ, అయ్యప్ప సేవ ట్రస్టు అధ్యక్షులు శివన్నారాయణ, కోశాధికారి కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, గురు స్వాములు స్వాములు పాల్గొన్నారు.

బినోల కాలభైరవ స్వామి ఆలయంలో పూజలు

నవీపేట,డిసెంబరు23(ఆంధ్రజ్యోతి): మండలంలోని బినోలలోని శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. బహుళ అష్టమి సందర్భంగా విశేష పూజలు, యజ్ఞం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పురోహితులు కృష్ణప్రసాద్ జోషి ఆధ్వర్యంలో నిర్వహించిన పూజ కార్యక్రమాల్లో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

పచ్చలనడ్కుడలో వైభవంగా పెద్దమ్మతల్లి, పెద్దయ్యల కల్యాణం

వేల్పూర్, డిసెంబరు22(ఆంధ్రజ్యోతి): మండలంలోని పచ్చలనడ్కుడలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం పురోహితులు శివకుమార్‌శర్మ పురోహితుల మంత్రోచ్చరణాల మధ్య వనదేవత అయిన పెద్దమ్మతల్లి, పెద్దయ్యల కల్యాణ మహోత్సవం అంగరంగా వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్మూర్ కౌన్సిలర్ ఎస్‌ఆర్.రమేష్, మాజీకౌన్సిలర్ బోండ్ల సంతోష్, గోపి, పింజ రాజేశ్వర్, అశోక్, ఆలయ కమిటీ సభ్యులు బోండ్ల భూమన్న, జాన ముత్యం, జాన చిన్న అశోక్, బోండ్ల సచిన్, ముదిరాజ్ సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

'మహిళా సంఘాలకు లక్ష్యానికి మించి రుణాల పంపిణీ'

నవీపేట,డిసెంబరు23(ఆంధ్రజ్యోతి): మండల మహిళా సంఘాల సభ్యులకు 2024-25 ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి లక్ష్యానికి మించి రుణాలను అందజేశామని ఐకేపీ ఏపీఎం భూమేష్ గౌడ్ అన్నారు. సోమవారం మండల ఐకేపీ కార్యాలయంలో జరిగిన గ్రామ సంఘాల అధ్యక్షుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని 656 మహిళాసంఘాలకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 67,32,68,000 రూపాయల రుణాలు అందించాలని లక్ష్యంగా నిర్ణయించగా ఈ పాటికే 68.88కోట్ల రూపాయల రుణాలను సంఘ సభ్యులకు అందించామన్నారు. కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఉషారాణి, కమిటీ కార్యవర్గ సభ్యులు, గ్రామ సంఘాల అధ్యక్షులున్నారు.

మహిళా సమాఖ్య ఈసీ సమావేశం

రాజంపేట, డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య ఈసీ సమావేశంను సోమవారం నిర్వహించినట్లు డీపీఎం సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐబీ కార్యక్రమాలు ముఖ్యంగా సంఘంలో లేని సభ్యులను సంఘంలో చేర్పించుట పుస్తకాల అంతర్గత తనిఖీ చేయాలని, బ్యాంక్‌లింకేజీ రూ.26.26 కోట్లకుగాను రూ.18కోట్ల 50లక్షలు చేయించడం జరిగిందని మిగిలిన లక్ష్యాన్ని పూర్తిచేయాలని ఆయన తెలిపారు. శ్రీనిధి రుణాలు ఇప్పించుట ఎన్‌పీఏ రికవరి, ఎంటర్‌ప్రైజెస్‌గ్రౌండింగ్ గురించి చర్చించారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మీ, ఏపీఎం సాయిలు, సీసీలు శ్రీనివాస్, సాయిలు, భాగయ్య, స్వామి తదితరలు పాల్గొన్నారు.

వినియోగదారుల హక్కులపై చిత్రలేఖన పోటీలు

సదాశివనగర్, డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ధర్మారావుపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బ్యూరో ఆఫ్ ఇండియాన్ స్టాండర్డ్ ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు వినియోగదారుల హక్కులు, సురక్షిత సాధనాలు అనే అంశంపై చిత్రలేఖన పోటీలు నిర్వహించినట్లు ఎంఈవో యూసుఫ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ వస్తువులు కొనేటప్పుడు వారి హక్కులను తెలుసుకోవడం వలన నాణ్యమైన వస్తువుల వినియోగం జరుగుతుందని తెలిపారు. ప్రతి వినియోగదారుడు క్వాలిటీ ఉన్న వస్తువులనే వాడడం మంచిదని తెలిపారు. విద్యార్థులు వినియోగదారుల హక్కులు నాణ్యత ప్రమాణాల గురించి తెలుసుకుని ప్రతి ఒక్కరికీ వివరించి చైతన్యవంతం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో కృష్ణకర్‌రావు, ఉపాధ్యాయులు నరేందర్, జైపాల్‌రెడ్డి, జాస్మిన్, చిన్నయ్య, రాజు, అన్వర్, దయానంద్ పాల్గొన్నారు.

పాఠశాలలో గణిత దినోత్సవం



నవీపేటలో 1729 ఆకారంలో కూర్చున్న విద్యార్థులు

నవీపేట,డిసెంబరు23(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో సోమవారం గణిత దినోత్సవం నిర్వహించారు. డిసెంబర్ 22న జరిగిన గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రపంచ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో పలువురు విద్యార్థులతో రామానుజన్ సంఖ్య 1729 ఆకారంలో పలువురు విద్యార్థులు కూర్చున్నారు. అలాగే జడ్పీహెచ్‌ఎస్ ఎన్‌వీపీటీ ఆకారంలో కూర్చుని ఆకట్టుకున్నారు.

మోపాల్: మండలంలోని కంజర్ జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతిని గణిత దినోత్సవం సందర్భంగా సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. పిల్లలకు రామానుజన్ సేవలను, కృషిని వివరించారు. ఉపాధ్యాయులు ఘనపురం గోపాలకృష్ణ ఆధ్వర్యంలో పిల్లలకు పలు పోటీలు నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు వెంకటలక్ష్మి, ఉమాగౌరి, విజయలక్ష్మి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వేల్పూర్: మండలంలోని పడిగెల గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో సోమవారం శ్రీనివాస రామానుజన్ జయంతి, గణతశాస్త్ర దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రామానుజన్ చిత్రపటానికి పూజలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో ప్రధా నోపాధ్యాయుడు ఎ.రామచంద్ర, వెంట జలంధర్, ఉపాధ్యాయులు శంకర్, నారాయణ దాస్, సుమలత, శ్రీవాణి, పీడీ జక్క రాజు, పాల్గొన్నారు.

ధర్పల్లి : మండల కేంద్రంలో గల మోడల్ పాఠశాల, లిటిల్ హార్ట్స్ పాఠశాలలో గణిత శాస్త్ర దినోత్సవాన్ని సోమవారం జరుపుకున్నారు. భారతీయ గణితశాస్త్ర పితామహుడు రామానుజన్ జయంతిని పురస్కరించుకొని ప్రతియేటా డిసెంబర్ 22న గణిత శాస్త్ర దినోత్సవాన్ని జరుపుకుంటారు. లిటిల్ హార్ట్స్ పాఠశాలలో రామానుజంకు గుర్తింపు తెచ్చిన 1729 నెంబర్‌తో విద్యార్థులు చేసిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. మోడల్ పాఠశాలలో గణిత శాస్త్రం దినోత్స వం సందర్భంగా విద్యార్థులు చేసిన గణితశాస్త్రంకు సంబంధించి ప్రాజె క్టులను ఉపాధ్యాయులు పరిశీలించారు. కార్యక్రమంలో లిటిల్ హార్ట్స్ పాఠశాల కరస్పాండెంట్ శ్రీకాంత్, ప్రధానోపాధ్యాయురాలు సాధన, మోడల్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైన ధర్మారం(బీ) క్యాథలిక్ చర్చ్



ఫాస్టర్ భవన్‌లో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ

డిచ్‌పల్లి, డిసెంబరు 23: నిజామాబాద్ జిల్లాలోనే అతి పెద్ద క్యాథలిక్ చర్చ్ డిచ్‌పల్లి మండలంలోని ధర్మారం(బీ) గ్రామంలో చర్చి నిర్వహకులు రంగురంగుల విద్యుత్ దీపాలతో బుధవారం జరిగే క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ముస్తాబు చేశారు. చర్చి లోపల వెలుపల ఏసూక్రీస్తు జన్మించిన పశువుల కొట్టాలను తీర్చిదిద్ది అందులో విగ్రహాలు ఏర్పాటు చేయించారు. చర్చి కి నలువైపుల స్టార్ చుక్కలను విద్యుత్ దీపాలతో అలంకరింప జేశారు. డిచ్‌పల్లి క్రిస్టియన్ మెడికల్ కళాశాలలో ఉన్న చర్చితో పాటు ధర్మారం, బర్ధిపూర్, నడిపల్లి, ఏడో పోలీస్ పటాలము, రాంపూర్, మిట్టపల్లి, దూస్‌గాం, కమలాపూర్, ముల్లంగిలలో చర్చిలను సర్వంగ సుందరంగా ముస్తాబు చేశారు.

బోధన్‌రూరల్ : బోధన్ పట్టణంలో క్రిస్మస్ వేడుకలకు చర్చిలు ముస్తాబయ్యాయి. బోధన్ పట్టణంలోని శక్కర్‌నగర్‌లో గల సీఎస్ఐ చర్చితో పాటు రాకాసిపేట్‌లోని పలు చర్చిలు ముస్తాబయ్యాయి. విద్యుత్తు దీపాల కాంతులతో విరజిల్లుతున్నాయి.

ఆర్మూర్‌టౌన్: మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలో ఫాస్టర్స్ భవన్‌లో సోమవారంక్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను ఫాస్టర్ జాన్‌వేస్లీ ఆనంద్‌పాల్ క్రిస్మస్ ప్రత్యేక సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ పి.వినయ్‌కుమార్‌రెడ్డి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ షేక్‌మున్న, మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబాగౌడ్, ఫయాజ్, కొంతం మురళీ, ఫాస్టర్‌లు జానా రమేష్,క్రిస్టియన్ సోదరులు పాల్గొన్నారు.

గేటు ఎదుటే ఫ్యాక్టరీ కార్మికుడి పదవీ విరమణ



గేటు ఎదుట పదవీ విరమణ చేస్తున్న కార్మికుడు

బోధన్‌రూరల్,డిసెంబరు23(ఆంధ్రజ్యోతి): నిజాంషుగర్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వం స్పందించి ఫ్యాక్టరీని పునరుద్ధరించాలని సోమవారం కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు ఫ్యాక్టరీ గేటు ఎదుట నల్లబ్యాడ్జిలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ నిజాంషుగర్స్ ఫ్యాక్టరీ లేఆఫ్ అయి తొమ్మిది సంవత్సరాలు అవుతుందని, కార్మికుల కుటుంబాలను రోడ్డుపాలు చేసి చీకటి రోజుగా మిగిల్చిన లేఆఫ్ రోజును పేర్కొంటూ ఆవేదన వ్యక్తం చేశారు. నిజాంషుగర్స్ ఫ్యాక్టరీలో ఎన్నో సంవత్సరాలుగా విధులు నిర్వహించి నేడు గేటు వద్ద పదవి విరమణ చేయడం బాధకరమని కార్మిక సంఘాల నాయకులు నాగేశ్వర్ రావు అన్నారు. సోమవారం అర్షద్ అనే కార్మికుడి పదవి విరమణ కార్యక్రమాన్ని కార్మికుల మధ్య ఫ్యాక్టరీ గేటు ఎదుట నిర్వహించారు. ఈ సందర్భంగా పదవి విరమణ చేసిన అర్షద్ అనే కార్మికుడికి పూలమాలలు వేసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో లింగం గౌడ్, నయీమొద్దీన్, గాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ ఆసుపత్రిలో వృద్ధురాలి మృతి.. ఉద్రిక్తత

నిజామాబాద్‌అర్బన్, డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి): నగరంలోని ఖలీల్‌వాడీలోని విక్రమ్ హాస్పిటల్‌లో సోమవారం ఓ వృద్ధురాలు మృతిచెందగా ఉద్రిక్తత చోటుచేసుకుంది. గత 12 రోజుల క్రితం మాణిక్‌బండాక్‌కు చెందిన అమీనా బేగం (70) విక్రమ్ హాస్పిటల్‌లో చేర్పించగా సోమవారం సాయంత్రం మృతి చెందింది. దమ్ము రావడంతో ఆసుపత్రిలో చేర్చారు. సోమవారం సాయంత్రం శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా మారడంతో విక్రమ్ ఆసుపత్రి వైద్యులు మరో ప్రైవేటు ఆసుపత్రికి అంబులెన్స్‌లో రిఫర్ చేశారు. అక్కడి నుంచి మరో ఆసుపత్రికి వెళ్లగా అప్పటికే అమీనా బేగం చనిపోయిందని అక్కడి వైద్యులు పేర్కొన్నారు. కానీ బాధిత కుటుంబ సభ్యులు మాత్రం అమీనా బేగం చనిపోయిన తర్వాతే రిఫర్ చేశారని ఆరోపిస్తున్నారు. బాధితులు డెడ్‌బాడీని విక్రమ్ ఆసుపత్రిలోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఆస్పత్రి వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.

చెరువులో పడి వ్యక్తి మృతి

ఆర్మూర్‌టౌన్, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చేపూర్ గ్రామ శివారులోని కొత్తకుంట చెరువులో సొక్కం నడ్పి గంగారాం(58) అనే వ్యక్తి చెరువులో పడి మృతిచెందాడు. ఆదివారం మధ్యాహ్నం పంట పొలానికి వెళ్తున్నానని ఇంటి నుంచి బయలుదేరిన ఆయన రాత్రి తిరిగి రాకపోవడంతో కుటుంబసభ్యులు, బంధువుల ఇళ్ళతో పాటు చుట్టు పక్కల ప్రాంతాల్లో వెతకగా చెరువులో పడి మృతి చెందినటు తెలిసింది. దీంతో సోమవారం భార్య సొక్కం రాజగంగు ఫిర్యాదు మేరకు ఎస్సై ఇంద్రకరణ్‌రెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

యువకుడి అదృశ్యం

ముప్కాల్, డిసెంబరు22(ఆంధ్రజ్యోతి): మండలం రెంజర్ల గ్రామానికి చెందిన సయ్యద్ సమీర్ అదృశ్యమైనట్టు ఎస్సై రజనీకాంత్ తెలిపారు. ఈనెల 19న సినిమా చూసివస్తానని చెప్పి వెళ్ళి తిరిగి రాలేదు. తల్లి అమిద ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

నవీపేట,డిసెంబరు23(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఫత్తేనగర్ పంచాయతీ పరిధిలోని ఫస్ట్ ఫ్లాట్ సమీపంలో ఆదివారం రాత్రి 11గంటల సమయంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని జాంబి సాయిలు(38)అనే వ్యక్తి మృతి చెందాడని ఎస్ఐ వినయ్ తెలిపారు. నవీపేటలోని సుభాష్‌నగర్ కాలనీకి చెందిన జాంబి సాయిలు అనే మేస్త్రీ కూలీ పని నిమిత్తం రెంజల్ మండలానికి ఆదివారం వెళ్లాడని అదే రాత్రి తిరిగి నడుచుకుంటూ వస్తుండగా ఫస్ట్ ఫ్లాట్ సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడి తల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

విద్యుత్‌షాక్‌తో ఒకరు..

మోర్తాడ్, డిసెంబరు22(ఆంధ్రజ్యోతి): మండలంలోని దొన్కల్ గ్రామానికి చెందిన ఒల్లెం సురేష్(44) అనే వ్యక్తి ట్రాన్స్‌ఫార్మర్ వద్ద కరెంటుషాక్ గురై మృతి చెందాడని ఎస్సై విక్రం తెలిపారు. అదే గ్రామానికి చెందిన తీగెల పెద్ద మల్లేష్ ట్రాన్స్‌ఫార్మర్ ఫ్యూజ్ పోయిందని చెప్పి ఫ్యూజ్ పెట్టేందుకు సురేష్‌ను ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు తీసుకువెళ్ళాడని ఎస్సై తెలిపారు. సురేష్ ట్రాన్స్‌ఫార్మర్ ఎక్కి ఫ్యూజ్ తీస్తుండగా కరెంట్‌షాక్‌తో చనిపోయాడని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని ఎస్సై తెలిపారు. ఈ ఘటనలో రూ.10లక్షల నష్టపరిహారం ఒప్పందం చేసుకున్నారు.

పీసీసీ అధ్యక్షుడి చిత్రపటానికి పాలాభిషేకం

కామారెడ్డిటౌన్, డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి) : జిల్లా ఉద్యమనిరుద్యోగ సంఘం ఆధ్వర్యంలో సోమవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ రోడ్డు వద్ద టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ చిత్రపటానికి పాలభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారుల సంఘం అధ్యక్షుడు సొంటెం సాయిలు యాదవ్ మాట్లాడుతూ టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్ తమ సమస్యల పట్ల శాసనమండలిలో లేవనెత్తడమే కాకుండా ప్రభుత్వానికి, మంత్రులకు తగిన పరిష్కా రం చూపాలని కోరడం హర్షించదగిన విషయమని అన్నారు. కార్యక్రమంలో కళాకారులు వెంకన్న, శంకర్‌గౌడ్, దేవరాజ్, రాజలింగంయాదవ్, శ్రీనివాస్‌యాదవ్, కిషన్, దప్పుస్వామి తదితరులు పాల్గొన్నారు.


బిచ్కుందలో కొనసాగుతున్న మురికి కాలువల నిర్మాణం


నిజాంసాగర్‌లో రోడ్డు వెడల్పు సెంట్రల్ లైటింగ్ పని చేపట్టే రహదారి ఇదే ..

రోడ్డు వెడల్పు పనుల ఊసేదీ?

● కాంట్రాక్టర్లు జాప్యం చేస్తున్నారని ఆగ్రహం

నిజాంసాగర్, డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి): జుక్కల్ నియోజకవర్గంలోని బిచ్కుంద, పిట్లం మండల కేంద్రంలో కొనసాగుతున్న రోడ్డు వెడల్పు, సెంట్రల్ లైటింగ్ పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. పనుల చేపడుతున్న కాంట్రాక్టర్లు పనులు చేపట్టడంలో జాప్యం చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పిట్లం, బిచ్కుంద పట్టణాల్లో చేపడుతున్న రోడ్డు వెడల్పు సెంట్రల్ లైటింగ్ పనులకు గాను ఇరువైపులా తవ్వకాలు చేపట్టి వెయిట్ మిక్సింగ్ మనం చేసి బీటీ రోడ్డు వేయాల్సి ఉంది. పనులు చేపడుతున్న కాంట్రాక్టర్లు సెంట్రల్ లైటింగ్ పనులకు శ్రీకారం చుట్టు లేక పోయారు. పిట్లం, బిచ్కుంద పట్టణాల్లో దాదాపు 24 కోట్ల రూపాయల వ్యయంతో నాలుగు కిలోమీటర్ల దూరాన్ని రెండు వలసల రహదారితో పాటు సెంట్రల్ లైటింగ్ పనులు చేపట్టేందుకు 2023లో నిధులు మంజూరు చేశారు. అప్పట్లో తెరాస మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే చేతుల మీదుగా భూమి పూజలు కూడా చేశారు. గత ఏడాది నవంబర్‌లో అసెంబ్లీ ఎన్నికల కోడ్ రావడంతో రోడ్డు వెడల్పు సెంట్రల్ లైటింగ్ పనులు ముందుకు సాగలేవు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో బిచ్కుందలో శంకుస్థాపన చేసిన పనులకు మళ్లీ కాంగ్రెస్ ఎమ్మె ల్యే శంకుస్థాపన చేశారు. పిట్ల మండల కేంద్రంలో స్థానికులు అడ్డుతెలగడంతో రోడ్డు వెడల్పు సెంట్రల్ లైటింగ్ పనులు ముందుకు సాగలేవు. దాదాపు పనులు చేపట్టిన కాంట్రాక్టర్ ఎనిమిది నెలల పాటు నిరీక్షణ చేసి మూడు నెల కిందట పనులు ప్రారంభించి రోడ్డుకు ఇరువైపుల తవ్వకాలు చేపట్టి కంకర వెయిట్ మిక్సింగ్ వేసి రోలింగ్ చేశారు. బిచ్కుంద, పిట్లం పట్టణాల్లో పనులు నత్తన నడకన .నడుస్తూ ఉండడంతో వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉన్నారు. బిచ్కుంద పట్టణంలో మురికి కాలువలు నిర్మాణం పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. దుకాణ సముదాయాల ముందు మెట్ల పనులు కూడా కొనసాగుతూ ఉండడంతో రోడ్డు వెడల్పు సెంట్రల్ లైటింగ్ పనులు వేగవంతం చేయించాలని ఆలోచన లేకపోవడం పట్ల సర్వత్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. నిజాంసాగర్ మండల కేంద్రంలోని నాందేడ్ - ఎల్లారెడ్డి రహదారిని అంబేద్కర్ విగ్రహం నుంచి కస్తూర్బా పాఠశాల వరకు రోడ్డు వెడల్పు సెంట్రల్ లైటింగ్ చేపట్టేందుకు తెలంగాణ ప్రభుత్వంలో రెండు కోట్ల ఐదు లక్షల రూపాయలు మంజూరు చేసింది. గత ఏడాది అక్టోబర్‌లో తాజా మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే పనులకు శంకుస్థాపన చేశారు. కాని నిజాంసాగర్ మండల కేంద్రంలో రోడ్డు వెడల్పు సెంట్రల్ లైటింగ్ పనులు ఊసే లేకుండా పోయాయి. నిజాంసాగర్ మండల కేంద్రంలో ఈ పనులు చేపట్టేందుకు గత అక్టోబర్ లోనే అధికార యంత్రాంగం టెండర్ల ప్రక్రియ కూడా పూర్తి చేసింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నిజాంసాగర్ మండల కేంద్రంలో రోడ్డు వెడల్పు సెంట్రల్ లైటింగ్ పనులను చేజిక్కిస్తున్న కాంట్రాక్టర్‌కు ఏ పనులు చేపట్టకుండా కాంట్రాక్టర్‌ను రద్దు చేసినట్లు సమాచారం. నిజాంసాగర్ మండల కేంద్రంలో రోడ్డు వెడల్పు సెంట్రల్ లైటింగ్ పనులకు గ్రహణం వీడే నాని మండలవాసులు ప్రశ్నిస్తున్నారు. పిట్లం, బిచ్కుంద పట్టణాల్లో కొనసాగుతున్న రోడ్డు వెడల్పు లైటింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు నిజాంసాగర్ మండల కేంద్రంలో ప్రారంభించాలని మండల వాసులు కోరుతున్నారు.

కస్తూర్బాలో చన్నీటి స్నానాలు

● వృథాగా పడి ఉన్న సోలార్ పలకలు

● జలుబు, తలనొప్పి, జ్వరాలతో బాధపడుతున్న విద్యార్థినులు



కస్తూర్బా గురుకుల పాఠశాల

మద్నూర్, డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి): కస్తూర్బా బాలికల విద్యాలయాల్లో చదివే విద్యార్థుల సౌకర్యాలపై ప్రభుత్వాలు నిర్లక్ష్యపు ధోరణి కొనసాగుతూనే ఉంది. కనీస వసతుల కోసం ఏళ్ల తరబడి ఎదురు చూస్తూనే ఉన్నారు. పరికరాలున్నా వాడుకోలేని స్థితిలో కొన్ని పాఠశాలలో ఉన్నాయి. మరికొన్ని చోట్ల మరమ్మతులకు నోచు కోక ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా వర్షా కాలం చలికాలంలో పిల్లలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఎముకలు కొరికే చలిలో చన్నీటితో స్నానం చేయాలంటే గజగజ వణికి పోతున్నారు. కామారెడ్డి జిల్లాలో 19 కేజీబీవీలు ఉన్నాయి. వీటి లో 5577 మంది బాలికలు కేజీబీవీలో చదువుతున్నారు. చలి కాలంలో చన్నీటి స్నానం చేస్తే రోగాల బారిన పడతారన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి పాఠశాలకో వెయ్యి లీటర్ల సామర్థ్యంతో సోలార్ వా టర్ మీటర్లను ఏర్పాటు చేశారు. 2017లో పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని కేజీబీవీలలో సౌరశక్తితో నడిచే హీటర్లను అమర్చారు. అమర్చిన ఏడాది నుంచి మొరాయించడం మొదలుపెట్టాయి. కరోనాకు ముందు అడపా దడపా నడిచిన అక్కడక్కడ లేజర్లు పనిచేయ డం లేదని ఆంధ్రజ్యోతి పరిశీలనలో తేలింది. జిల్లాలోని రాజంపేట, బీబీ పేట్, కేజీబీవీలలో అసలు గ్లిజర్‌లు లేవని తెలిసింది. మద్నూర్ కేజీబీవీ 2022లో కొత్త భవనంలోకి మారగా పాత భవనంలో ఉన్న గ్లీజర్ కొత్త భవనంలో అమర్చక పోవడంతో విద్యార్థులు చన్నీటి స్నానాలు చేయాల్సి వస్తుంది. అదేవిధంగా రాజంపేట, బీబీపేట్‌లలో గ్లీజర్ అందజేయకపోవడంతో విద్యార్థులు చన్నీటి స్నానాలతోనే స్నానం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. తెల్లవారు జామున చలి అధికంగా ఉండడంతో మధ్యాహ్నం వేల విద్యార్థినులు స్నానాలు చేస్తున్నట్టు తెలిసింది. జిల్లాలోని ఆయా కేజీబీవీలలో హీటర్లు మంజూరయ్యాయి. కానీ సొంత భవనాలు ఉన్నవాటికి మాత్రమే మొదట అమర్చారు. మిగతావి రిజర్వ్‌లో ఉంచారు. పనిచేయని గ్లీజర్ల కుమరమ్మ తులకు నోచుకోవడం లేదు. పిల్లలు చన్నీటి స్నానాలు చేయాలంటేనే హడలిపోతున్నారు. చన్నీటితో స్నానాలు చేయడం వల్ల కొంతమంది పిల్లలు జలుబు, ముక్కు దిబ్బడ, తలనొప్పి, జ్వరాలతో బాధపడుతున్నారు. గ్లీజర్లు ఇవ్వాలని ఆయా ఎస్‌వోలు కోరిన ఇంతవరకు దిక్కులేదు.


వృథాగా పడి ఉన్న సోలార్ పలకలు

● ఎండ లేకపోవడం వల్ల వేడి నీళ్లు అందడం లేదు



జిల్లాలోని 19 కేజీబీవీలలో రెండు కేజీబీవీలలో మాత్రం గీజర్లు లేవని మిగతా కేజీబీవీలలో గీజర్లు ఉన్నప్పటికీ ఎండ లేకపోవడం వల్ల వేడి నీళ్ల విద్యార్థులకు సరిపోవడంలేదని. ఇటీవల సోలార్ గ్లీజర్లతో పాటు విద్యుత్తుతో వేడిచేసే విధంగా ఏర్పాట్ల కోసం ప్రతిపాదనలు పంపించామన్నారు. కొన్నిచోట్ల సోలార్ పలకలు పగిలిపోయాయని, వాటి మరమ్మతుల కోసం జిల్లా అధికారులకు నివేదిక ఇచ్చామన్నారు. జిల్లాలోని అన్ని కేజీబీవీలలో బాలికలు ఇబ్బందులు పడకుండా గీజర్లకు మరమ్మతులు చేయిస్తామని లేని చోట్ల కొత్తవి అమర్చే విధంగా చూస్తామని తెలిపారు. - సుకన్య, జీసీడీవో, కామారెడ్డి జిల్లా

ప్రమాదకరంగా విద్యుత్ తీగలు

● వంగిన స్తంభాలు ● భయాందోళనలో రైతులు ● పట్టించుకోని అధికారులు



పంట పొలంలో కర్రలపై ఉన్న విద్యుత్ తీగలు


విద్యుత్ తీగలపై వేలాడుతున్న చెత్త


ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

కోటగిరి, డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి మండలంలో రబీ సీజన్ పనులు ఊపందుకున్నాయి. రైతులు తెల్లవారుజాము నుంచి సాయంత్రం వరకు పంట పొలాల్లో వ్యవసాయ పనులతో బిజీబిజీగా గడుపుతున్నారు. కోటి ఆశతో పంటలు సాగు చేస్తున్న రైతులకు విద్యుత్ వ్యవస్థ ఆందోళనకు గురిచేస్తుంది. పంట పొలాల్లో వదులుగా వేలాడుతున్న విద్యుత్ తీగలు, వంగిన విద్యుత్ స్తంభాలు, కంచెలు లేని ట్రాన్స్‌ఫార్మర్లు ఆటంకంగా మారి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. విద్యుత్ శాక నిర్లక్ష్యంతో గతంలో జరిగిన పలు సంఘటనలు, ప్రమాదాలు రైతుల్లో భయాన్ని పుట్టిస్తున్నాయి. ప్రతిసారి పంటల సాగుకు ముందు పంట పొలాల్లో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలను సరి చేయాల్సిన సంబంధిత అధికారులు ఏ మాత్రం పట్టించుకోకపోవడంపై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

● వంగిన స్తంభాలు.. వేలాడుతున్న తీగలు

కోటగిరి ఉమ్మడి మండలంలోని పలు గ్రామాలు, శివారుల్లో పంటలు సాగు చేస్తున్న రైతులకు విద్యుత్ సమస్యలు ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ఏళ్ల తరబడి సమస్య నెలకొని ఉన్న అధికారులు పట్టించుకోవడం లేదు. వంగిన విద్యుత్ స్తంభాలు, వేలాడుతున్న విద్యుత్ తీగలు, కంచెలు లేని ట్రాన్స్‌ఫార్మర్లను బాగు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు రైతులు మొర పెట్టుకున్నా చర్యలు చేపట్టడం లేదు. పొతంగల్ మండలంలోని సుంకిని, కొల్లూర్, సోంపూర్, టాక్లీ, కారేగాం. మోగ్లోలి, దోమలెడ్గితో పాటు పలు గ్రామ శివారులో వేలాడుతున్న విద్యుత్ తీగలు, వంగిన విద్యుత్ స్తంభాలు, కంచెలు లేని ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. దీంతో మూగ జీవాలు, రైతులు విద్యుత్ ప్రమాదాలకు గురవుతున్నారు.


గజానన్ మహరాజ్ ఆలయం వద్ద ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభం

● తరచూ ప్రమాదాలు

విద్యుత్ శాఖ అధికారులు ప్రతీయేటా ఖరీఫ్, రబీ సీజన్‌లలో విద్యుత్ వ్యవస్థను సరి చేయాల్సి ఉంటుంది. పంట పొలాల్లో వేలాడుతున్న కంరెట్ తీగలు, వంగిన విద్యుత్ స్తంభాలను సరి చేయడం ట్రాన్స్‌ఫార్మర్‌లకు కంచెలు వేయడం చేయాలి. ఉమ్మడి మండలంలో పంట పొలాల్లో విద్యుత్ తీగలు, కరెంట్ స్తంభాలు సరిగ్గా లేకపోవడంతో తరుచు ప్రమాదాలు జరుగుతున్నాయి. పంట పొలాల్లో మేత కోసం వెళ్లే మూగ జీవాలు కరెంట్ షాక్‌కు గురై మృత్యువాత పడుతున్నాయి. కోటగిరి మండలంలోని ఎక్లాస్‌పూర్, కొత్తపల్లి, పొతంగల్ మండలంలోని పలు గ్రామాల్లోనూ మూగ జీవాలు విద్యుత్ షాక్ తగిలి మృత్యువాత పడ్డాయి. పంట పొలాల్లో చేతికి అందే ఎత్తులో విద్యుత్ తీగలు వేలాడుతుంటే అధికారులు పట్టించుకోవడం లేదు. విద్యుత్ స్తంభాల నుండి పంపుసెట్ వరకు కర్రలే విద్యుత్ స్తంభాలుగా వాడుకునే పరిస్థితి తలెత్తింది. కొల్లూర్ శివారులో గజానన్ మహరాజ్ ఆలయం వద్ద విద్యుత్ స్తంభం ఓ వైపు వంగిపోగా విద్యుత్ తీగలపై చెత్త దర్శనమివ్వడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగామారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి పంట పొలాల్లోని వదులుగా ఉన్న విద్యుత్ తీగలను, విద్యుత్ స్తంభాలను సరి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అవసరం ఉన్న చోట కొత్త స్తంభాలు ఏర్పాటు చేయాలని, ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌లకు కంచెలను ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

● తీగలు, స్తంభాలను సరిచేయాలి

- సంపత్ రైతు, కొల్లూర్



పంట పొలాల్లో వేలాడుతున్న తీగలతో పాటు స్తంభాలు ప్రమాదకరంగా ఉన్నాయి. పంట సాగు చేసే సమయంలో విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. తీగలతో పాటు స్తంభాలను సరి చేయాల్సిన అవసరం ఉంది.

నిద్రావస్థలో నిఘానేత్రం

● పనిచేయని సీసీ కెమెరాలు

● నిర్వహణ గాలికి..

● పట్టించుకునేవారు కరువు


గంగాసరం గ్రామంలో పని చేయని సీసీ కెమెరాలు

డొంకేశ్వర్, డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి): శాంతిభద్రతలను నిఘా వ్యవస్థ పటిష్టం చేసేందుకు పోలీస్ శాఖ కమ్యూనిటీ పోలీసిగ్‌లో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. ఒక్కో గ్రామపంచాయతీ పరిధిలో లక్షలాది రూపాయలు వెచ్చించి ప్రజాప్రతినిధుల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు. అయితే వాటిపై పర్యవేక్షణ లేకపోవడంతో నిరుపయోగంగా మారాయి. కొన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు వాటి అనవాళ్లు లేకుండా పోయాయి. మండలంలో 13 గ్రామ పంచాయతీ ఉండగా పలు గ్రామాల్లో గ్రామస్థులు సహకారంతో ఏర్పాటు చేయించిన సీసీ కెమెరాలు పనిచేయడం లేదు.


మారంపల్లి గ్రామంలో..

పెరుగుతున్న దొంగతనాలు..

డొంకేశ్వరం మండల వ్యాప్తంగా 13 గ్రామాల్లో ఉన్నాయి. మారంపల్లి గంగాసారం, డొంకేశ్వర్, అన్నారం గ్రామాల్లో సీసీ కెమెరాలు పనిచేయడం లేదు. మిగతా గ్రామాల్లో అసలే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయలేదు. పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థుల దాతల సహకారంతో గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. కానీ వాటి నిర్వహణ మరిచారు. నాలుగేళ్లుగా సీసీ కెమెరాలను ఎవరు పట్టించుకోకపోవడంతో వాటి పనితీరు అస్తవ్యస్తంగా మారింది. కేబుల్స్ కట్ కావడంతో సెటప్‌లు కాలిపోవడం, వర్షం నీరు చేరి అవి పని చేయకుండా తయారయ్యాయి. గ్రామ పంచాయతీ నుంచి నిధులు లేకపోవడంతో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయకపోవడంతో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా దొంగతనాలకు పాల్పడుతున్నారు. డొంకేశ్వర్ మండల కేంద్రంలో మిట్ట మధ్యాహ్నం ఇంటి ఆవరణలో నిలిపిన బైక్‌ను గుర్తుతెలియని దుండగులు అపహరించారు. నందిపేట నుంచి డొంకేశ్వర్ వైపు వస్తున్న ఓ వృద్ధురాలిని ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు నూత్‌పల్లి దగ్గర సమీపంలో పుస్తెలతాడును అపహరించారు. ఎంట్రెన్స్ సమీపంలో ఆ వ్యక్తిని కాల్వ లోపల పడేశారు. వివరాల కోసం సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలించిన ఎటువంటి ఆన వాళ్లు దొరక లేదు. దొంగతనం జరిగిన వారిని పట్టుకోవడానికి ఏర్పాటు చేసిన సీసీ కెమెరా పని చేయడం లేదు. కొన్ని గ్రామాల్లో దుండగులు కావాలని సీసీ కెమెరాలు ధ్వంసం చేశారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా పోలీసు అధికారులు సీసీ కెమెరాలు నిర్వహణ ప్రత్యేక ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన పోలీస్ అధికారి అయిన సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటారా వేచి చూడాలి.

వినియోగంలోకి తేవాలి..



గ్రామాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఒకటి కూడా పని చేయడంలేదు. ఏదైనా అనుకోని సంఘటనలు జరిగినప్పుడు ఈ సీసీ కెమెరాలు సాక్ష్యాలుగా ఉపయోగపడుతాయి. గతంలో లక్షలు ఖర్చు పెట్టి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వెంటనే మరమ్మత్తు చేపట్టి వినియోగంలోకి తేవాలి. అధికారులు స్పందించి వాటిని వినియోగంలోకి తీసుకురావాలి.

- రాజేష్, గ్రామస్థుడు, మారంపల్లి

స్వామియే.. శరణం అయ్యప్ప

● 12వ వార్షికోత్సవ వేడుకలకు ఏర్పాట్లు ● 25న మండల మహా పడిపూజ

ఏర్గట్ల, డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి): కఠోర దీక్షలు చేసే అయ్యప్ప స్వాముల కోసం వెలిసిన అయ్యప్ప స్వామి దేవాలయ సన్నిధిలో మాలధారులకు నిత్యాన్న దానం నిర్వ హిస్తూ అందరితో ప్రశంసలు అందుకుంటోంది ఏర్గట్ల మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి సేవా సమితి. ఏర్గట్లలోని గుట్ట సమీపంలోని అద్భుతంగా నిర్మించిన ఆల యంలో కొలువైన అయ్యప్ప స్వామిని మండలంలోని భక్తులే కాక ఇతర ప్రాంతాల భక్తులతో ఆలయం దినాదినా భివృద్ధి చెంది ఆలయ 12వ వార్షికోత్సవ వేడుకలకు, మండల మహాపడి పూజకు ఏర్పాట్లను ఆలయ సమితీ సిద్ధం చేస్తోంది. మండలంలోని అయ్యప్ప మాలధారణ స్వీకరించిన స్వాములు 1993 నుంచి దేవాలయ నిర్మాణం చేపట్టాలనే సంకల్పంతో నిధులు సేకరించి 2013వ సంవత్సరంలో గ్రామ శివారులో గల గుట్ట సమీపంలో ఆహ్లాదరమైన వాతావరణంలో ఉండేలా దేవాలయ నిర్మాణానికి పూర్తి చేసి గురుమంచి చంద్రశేఖర్ శర్మ, హంపీ పీఠాధిపతి విద్యారణ్య భారతి చేతుల మీదుగా అయ్యప్ప విగ్రహ మూల విరాట్టు ప్రతిష్ఠాపన చేశారు. స్వామి వారితో పాటు సిద్ధివినాయక, సుబ్రమణ్యేశ్వర స్వామి, సంతాన నాగులు, నవగ్రహాలు, మలికపురోత్తమ్మ, లక్ష్మీ గణపతులు కొలువయ్యారు. ఈ దేవాలయంలో ప్రతీ సంవత్సరం మండ లంలోని భక్తులే కాక ఇతర దూర ప్రాంతాలకు చెందిన భక్తులు ప్రతీ యేటా 250 నుంచి 300 మంది భక్తులు మాలధారణ స్వీకరిస్తారు. స్వాములు నిత్య పూజలు, భిక్ష, బస చేయడానికి ఆలయ సమితీ సభ్యులు ప్రత్యే గదులను సైతం నిర్మించారు. అంతే కాకండా ప్రతీ నెల మొదటి బుధవారం దేవాలయం వద్ద దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. గ్రామానికి చెందిన బర్మ నరేష్, బంజ రాజులు స్వామి మాలాధారణ స్వీకరించి మండల కేంద్రం నుంచి శబరిమలకు 1470కిలో మీటర్లు 54 రోజులు మహా పాదయాత్ర చేశారు. ఇక్కడి పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక ఆదరణ పొందిన ఈ అయ్యప్ప ఆలయంలోని భక్తులు ఎంతో భక్తితో స్వామిని కొలుస్తారు. ప్రతీ సంవత్సరం ఆలయంలో ఆరట్టు, పల్లకీ సేవ, మహాపడి పూజలు నిర్వహిస్తారు. అంతే కాకుండా జనవరి 14న ప్రతీ యే టా మకర విల్లక్కు. పూజ, జ్యోతి దర్శనం, తీర్థప్రసాదాలు వితరణ ఏర్పాటు చేస్తారు.


ఆలయం వద్ద 18 మెట్లు



ఆలయంలోని గుర్భగుడిలో కొలువైన స్వామి వారు


మహా పడిపూజకు ఏర్పాట్లు

అయ్యప్ప దేవాలయం వద్ద అయ్యప్ప సేవా సమితీ సభ్యులు ఈ నెల 25న సొడాల వినోద్ గురు స్వామి, ఆలయ ప్రధాన అర్చకుడు రాకేష్, శుక్లాజీల ఆధ్వర్యంలో ఈ నెల 25న మండల మహా పడిపూజ, కోనేటి స్నానం, పూజాభిషేకం, అన్న ప్రసాద కార్యక్రమాలతో పాటు హైదరాబాద్‌కు చెందిన భజన మండలితో ఆర్కెస్ట్రా కార్యక్రమాలు పెద్దఎత్తున నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నారు.


ఏర్గట్లలోని అయ్యప్ప స్వామి ఆలయం

అన్ని పూజలు నిర్వహిస్తాం..

● సొడాల వినోద్, గురుస్వామి



మండల కేంద్రంలో కొలువైన అయ్యప్ప స్వామి ఆలయంలో అన్ని పూజలు నిర్వహిస్తాం. యేటా అయ్యప్ప స్వాముల సంఖ్య పెరుగుతోంది కఠోర దీక్షలతో స్వాములు అయ్యప్పను పూజిస్తారు. ఈ నెల 25న మండల మహాపడి పూజ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశాము. అయ్యప్ప భక్తులు మహా పడిపూజలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాం.

యంచలో సర్వేశ్వరానంద ఉదాసీన స్వామి శివైక్యం


సర్వేశ్వరానంద (ఫైల్)

నవీపేట, డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని యంచలో శ్రీ సర్వేశ్వరానంద ఉదాసీన స్వామి(73) సోమవారం తెల్లవారుజామున అనారోగ్యంతో శివైక్యం పొందారు. ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం జిల్లా పాచిపెంటకు చెందిన సర్వేశ్వరానంద ఉదాసీన స్వామి చిన్న వయసులోనే యోగిగా మారారు. తెలుగు, తమిళం, హిందీ, ఇంగ్లీష్, సంస్కృత భాషాల్లో ఆయనకు మంచి ప్రావీణ్యం ఉంది. శ్రీ వినాయక స్తోత్రలహరి, భాస్కర స్తోత్ర దీపిక, లలిత నామ తరంగిని, శ్రీ రాజరాజేశ్వరి స్తోత్ర సురభి వంటి సుమారు 40సాహిత్య సర్వస్వాలను రచించారు. ఆజాదీకా అమృత్ మహోత్సవ్ ఉత్సవాలను పురస్కరించుకుని స్వామి రాసిన స్వతంత్ర అమృతోత్సవ భారతి పుస్తకాన్ని చదివిన అప్పటి ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు 20జూలై 2021రోజున స్వామికి ప్రశంసా పత్రాన్ని పంపించారు. గత 5సంవత్సరాలుగా యంచలోని విఠలేశ్వర ఆలయం, శ్రీ రామాలయంలలో ఆశ్రయం పొందిన సోమవారం తెల్లవారుజామున శివైక్యం పొందారు. వీడీసీ ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్నం జరిగిన దివంగత శ్రీ సర్వేశ్వరానంద ఉదాసీన స్వామి అంత్యక్రియలను యంచ గ్రామంలో నిర్వహించారు. ఇందులో పెద్ద ఎత్తున గ్రామస్థులు పాల్గొన్నారు.

బీజేపీ బూత్ కమిటీల ఎన్నిక

తాడ్వాయి, డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి): బీజేపీ అధిష్ఠానం ఆదేశాల మేరకు మండలంలోని వివిధ గ్రామాల్లో బీజేపీ జిల్లా కార్యవర్గసభ్యుడు వెంకట్‌రావు ఆధ్వర్యంలో బూత్ కమిటీలను ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షుడు పులగం సంతోష్‌రెడ్డి తెలిపారు. అనంతరం మాట్లాడుతూ మండలంలో వివిధ గ్రామాల్లో ఇప్పటివరకు 17 బూత్ కమిటీ సభ్యులను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఎన్నుకున్న సభ్యులు రాబోవు రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల గెలుపే లక్ష్యంగా పార్టీ కోసం పనిచేయాలని తెలిపారు. సోమవారం కన్కల్ గ్రామంలో 141, 142 బూత్‌లలో బూత్‌కమిటీ వేశారు. అధ్యక్షులుగా పుల్లగం వెంకట్‌రెడ్డి, మర్రి అనిల్‌రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో తిరుపతిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రాజారామ్, గ్రామంలోని సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప ఆరట్టు మహోత్సవం

బాన్సువాడటౌన్ , డిసెంబరు 23 : బాన్సువాడ పట్టణంలో సోమవారం దీక్షా స్వాములు అయ్యప్ప ఆరట్టు మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేకపూజలు చేపట్టారు. అనంతరం అయ్యప్ప ఉత్సవ విగ్రహాన్ని ట్రాక్టర్‌పై ఊరేగింపు నిర్వహించారు. దీక్షాస్వాములు అధిక సంఖ్యలో పాల్గొని అయ్యప్ప భజనలు , నృత్యాలు చేస్తూ ముందుకు సాగారు. శోభాయాత్ర అయ్యప్ప ఆలయం నుంచి ప్రారంభమై రహదారి మీదుగా పాతబాన్సువాడకు చేరుకుని అక్కడి నుంచి కల్కి చెరువు కట్ట వరకు సాగింది. చెరువులో స్వామివారి విగ్రహంతో స్వాములు చక్రస్నానం చేశారు. అక్కడి నుంచి అయ్యప్ప ఆలయానికి చేరుకుని అభిషేకాలు, పడిపూజచేశారు. మధ్యాహ్నం దీక్షాస్వాములు, భక్తుల కోసం అన్నప్రసాదం వితరణ చేశారు. కార్యక్రమంలో అయ్యప్ప దీక్షా స్వాములు, భక్తులున్నారు.

బాధిత కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే పరామర్శ


కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే పోచారం

బాన్సువాడటౌన్ , డిసెంబరు 23 : బాన్సువాడ పట్టణంలో అనారోగ్యం కారణంగా మృతిచెందిన వారి కుటుంబసభ్యులను సోమవారం ప్రభుత్వ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి నాయకులతో కలిసి పరామర్శించారు. కోటగల్లీకి చెందిన పత్తి శ్రీకాంత్ తండ్రి ఇటీవల అనారోగ్యం కారణంగా మృతిచెందారు. ఎమ్మెల్యే పోచారం పత్తి శ్రీకాంత్‌ను పరామర్శించి ధైర్యంగా ఉండాలన్నారు. కాంగ్రెస్ నాయకులు హకీం తల్లి మృతిచెందగా ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి హకీంను కలిసి పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు, తదితరులున్నారు.

మైలారంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే

నసురుల్లాబాద్, డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి): నసురుల్లాబాద్ మండలంలోని ఆయా గ్రామాలతో పాటు మైలారం గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇళ్లసర్వేను అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా మైలారం గ్రామపంచాయతీ సెక్రటరీ సవిత మాట్లాడుతూ ఇంటింటికి తిరుగుతూ దరఖాస్తుదారుల వద్దకు వెళ్లి సొంత జాగా ఉన్న వారు, అద్దెకు ఉంటున్న వారి వివరాలను మొబైల్‌యాప్ ద్వారా నమోదు చేశామన్నారు. ఆమె వెంట గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులున్నారు.

సీఎం కప్ టీమ్ సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే


కబడ్డీ టీమ్ సభ్యులను అభినందిస్తున్న ఎమ్మెల్యే

పిట్లం, డిసెంబరు 23: సీఎం కప్ కబడ్డీ పోటీలలో జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచిన కబడ్డీ టీమ్ బృందాన్ని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావ్ అభినందించారు. వారం రోజులక్రితం కామారెడ్డి జిల్లాలో జరిగిన జిల్లాస్థాయి సీఎం కప్ పోటీలలో పిట్లం విద్యార్థులు ప్రతిభ కనబర్చడంతో వారందరికీ ఎమ్మెల్యే అభినందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చదువుతో పాటు విద్యార్థులు క్రీడలలో పాల్గొని విజయం సాధించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మనోజ్‌కుమార్, వైస్‌చైర్మన్ కృష్ణారెడ్డి, విండో చైర్మన్ శపథంరెడ్డి, వైస్‌చైర్మన్ వెంకట్‌రెడ్డి, నాయకులు మోహన్‌రెడ్డి, ఇమ్మురోజ్, అశోక్, తదిరులు పాల్గొన్నారు.

కాస్లాబాద్‌లో క్రిస్మస్ వేడుకలు


క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

పెద్దకొడప్‌గల్, డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కాస్లాబాద్‌లో సోమవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో గల చర్చిలో కేక్‌ను కట్ చేసి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

బ్యాంకర్ల సమావేశానికి రైతు సమాఖ్య సీఫా సభ్యులు

బీర్కూర్, డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లోని జ్యోతిరావు పూలే ప్రగతిభవన్‌లో సోమవారం రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశం నిర్వహించారు. సమావేశానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు. ఇదిలా ఉండగా ఇండియన్ అసోసియేషన్ రైతు సమాఖ్య సిఫా సభ్యులు విజయలక్ష్మి, ధన్వశ్రీ రైస్‌ఇండస్ట్రీస్ చైర్మన్, తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ కమ్మసత్యనారాయణ సమావేశంలో పాల్గొన్నారు. పలు అంశాలపై చర్చించినట్లు సత్యనారాయణ తెలిపారు.

సాగు కోసం నీటిని విడుదల చేయాలని ఏఈకి వినతి


ఏఈకి వినతిపత్రం ఇస్తున్న రైతులు

రామారెడ్డి, డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి): అడ్లూర్ ఎల్లారెడ్డి పెద్ద చెరువు నుంచి యాసంగి వరిసాగు కోసం రైతులు ఇరిగేషన్ ఏఈ అనిశ్వర్, వర్క్‌ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ ఇక్తాఫర్ సోమవారం అందజేశారు. ఆరుగ్రామాల ఆయకట్టు రైతుల ఆధ్వర్యంలో 1015 ఎకరాలకుగాను తైబందీ పెట్టారు. అడ్లూర్ ఎల్లారెడ్డి 800 ఎకరాలు, రంగంపేట 20 ఎకరాలు, పోసానిపేట్ 100 ఎకరాలు, వడ్లూర్ 50 ఎకరాలు , 20 ఇస్రోజ్‌వాడి, 20 ఎకరాల్లో పంటల సాగు ఆరు గ్రామాలకు ఇలా తైబందీ నిర్ణయించామన్నారు. కార్యక్రమంలో అడ్లూర్ ఎల్లారెడ్డి మాజీ ఎంపీటీసీ సంకరి లింగం, మాజీటీసీ మెంబర్ రాజేశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ నేత మహేందర్, వీడీసీ ప్రెసిడెంట్ నర్సింలు, మాజీ సర్పంచ్ జనార్ధన్ , పోసానిపేట్ మాజీ నీటి సంఘం వైస్ చైర్మన్ సిహెచ్.తిరుపతి, ఆదర్శ రైతు నర్సింలు, బాలయ్య, తంకరి నరసింహులు, అడ్లూర్ కౌన్సిలర్ గడ్డమీద మహేష్, రంగంపేట మాజీ సర్పంచ్ కిష్టాగౌడ్, ఆరు గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ వార్డుమెంబర్స్ రైతు ప్రతినిధులు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు


ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

తాడ్వాయి, డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కాంగ్రెస్ నాయకులు వీడీసీ సభ్యులు సోమవారం తన నివాసంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం గుట్టమీద వాటర్ ట్యాంక్ ఉన్న ఎకరం భూమి గ్రామపంచాయతీ పేరుమీద రిజిస్ట్రేషన్ గురించి మాట్లాడారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. దీంతో వీడీసీ సభ్యులు, గ్రామపంచాయతీ సభ్యులు, గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తాడ్వాయి కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ వెంకటరెడ్డి, వీడీసీ ప్రెసిడెంట్ మేకల రాజు, తాడ్వాయి మాజీ సర్పంచ్ సంజీవులు, ఎండ్రియల్ ఉపసర్పంచ్ సుధాకర్ పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో రోడ్డు ప్రమాదంలో దోమకొండ విద్యార్థిని మృతి


నిజాంసాగర్‌లో పూర్వవిద్యార్థుల సమావేశం, శివాని (ఫైల్)

దోమకొండ, డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): దోమకొండ గ్రామానికి చెందిన మాజీసర్పంచ్ ఐరేని నర్సయ్య రెండోకూతురు శివాని హైదరాబాద్‌లో రోడ్డు ప్రమాదంలో మృతిచెందింది. ఆమె బీటెక్ ఫైనలియర్ చదువుతుంది. 10వ తరగతి వరకు నిజాంసాగర్‌లో చదువుకుంది. అయితే ఆదివారం అక్కడ చదువుకున్న అన్ని బ్యాచ్‌ల పూర్వవిద్యార్థులు(రీయూనియన్) ఒక్కచోట కలుసుకున్నారు. పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సంతోషంగా గడిపి తిరుగు ప్రయాణమయ్యారు. నిజాంసాగర్‌లో స్నేహితులతో కలిసిన అనంతరం హైదరాబాద్‌లో బస్సు దిగి టూవీలర్‌పై వెళ్తుండగా కారు ఢీకొనడంతో శివాని బండిపై నుంచి ఎగిరిపడగా ఆమె తలకు తీవ్ర గాయాలై అక్కడిక్కడే మృతిచెందింది. విషయం కుటుంబసభ్యులకు సోమవారం తెల్లవారుజామున తెలిసింది. హుటాహుటిన కుటుంబసభ్యులు, బంధువులు, స్నేహితులు దోమకొండ నుంచి పెద్దఎత్తున హైదరాబాద్ వెళ్లారు. చిన్నప్పటి నుంచి శివాని చదువులో ఫస్ట్ ర్యాంక్‌లో ఉంటూ పై చదువులు పూర్తి చేసుకుని మరో మూడునెలల్లో ఉద్యోగంలో చేరనుండగా ఆమె రోడ్డుప్రమాదంలో మృతి చెందడంతో విషాదం అలుముకుంది. శివాని సీనియర్స్ జూనియర్స్ క్లాస్‌మెట్స్ కన్నీటీ పర్యంతమయ్యారు. సాయంత్రం 6 గంటలకు శివాని మృతదేహాన్ని హైదరాబాద్ నుంచి దోమకొండకు తీసుకువచ్చి అంత్యక్రియలు నిర్వహించారు.

'విద్యార్థులు రాజకీయాల్లోకి రావాలి'


సమావేశంలో మాట్లాడుతున్న టీఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పర్ల

కామారెడ్డిటౌన్, డిసెంబరు 23 (ఆంధ్ర జ్యోతి): యువత, విద్యార్థులు రాజకీయాల్లోకి రావాలని టీఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పర్లపల్లి రవీందర్ అన్నారు. సోమవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జహీరాబాద్ పార్లమెంట్ టీఎన్ఎస్ఎఫ్ కార్యకర్తల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణలో చంద్రబాబునాయుడు విజన్ 2020 పేరుతో అన్ని రంగాలలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆనాడే అందజేశారన్నారు. రాష్ట్ర ప్రధానకార్యదర్శి డాక్టర్ బాలు మాట్లాడుతూ విద్యారంగ సమస్యల సాధన కోసం టీఎన్ఎస్ఎఫ్ నిరంతర పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో టీఎస్ఎస్ఎఫ్ రాష్ట్రనాయకుడు శివాగౌడ్, మోతె రాజిరెడ్డి, సవీందర్‌చౌహాన్, గణేష్, మురళి, జహీరాబాద్ పార్లమెంట్ టీఎస్ఎస్ఎఫ్ ఇన్‌చార్జి అంజల్‌రెడ్డి, సతీష్, రాజు, సందీప్‌లు పాల్గొన్నారు.

రైతుల భూములకు వేలం!

(ఐదో పేజీ తరువాయి)

ఒకటోసారి, రెండోసారి అంటే తమకు చావే శరణ్యం అన్నట్లుగా వాపోతున్నారు. వేలానికి గ్రామ పంచాయతీకి అధికారులు రాకముందే మండలంలో పంచిపెట్టిన కరపత్రాలతో కుటుంబాలు వీధిన పడుతున్నాయని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. అయితే పరువు కోసం పాకులాడుతూ రైతులు మరోచోట అప్పులు చేసి సంబంధిత అధికారులకు చెల్లించి వాయిదాలు కోరుతున్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు..

భూమి వేలం వేస్తామని భయపెడుతున్నారు



● **పసుపుల సాయవ్వ, అంకోల్**

2014 లో నా భూమి మీద రూ.3లక్షల లోన్ తీసుకున్నా. ఇప్పటివరకు వడ్డీ తో కలిపి రూ.10లక్షలు అయిందని బ్యాంకు అధికారులు నోటీసు పంపారు. మేము అంత మొత్తం కట్టే పరిస్థితిలో లేము. ప్రభుత్వం మమ్మల్ని ఆదుకోవాలి.

రూ.2లక్షలు కడితే వేలం వాయిదా వేశారు



● **నేనావత్ రుక్మిణీ బాయి, హాజీపూర్**

2018లో రూ.5లక్షల అప్పు తీసుకోగా.. ఇప్పుడు 14లక్షలు అయిందని బ్యాంక్ అధికారులు చెప్తున్నారు. 2లక్షలు కడితే భూమి వేలం వాయిదా వేశారు.

'షరతులు లేకుండా పెన్షన్ అమలు చేయాలి'

కామారెడ్డిటౌన్,డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): షరతులు లేకుండా బీడీ కార్మికులకు నాలుగువేల పెన్షన్ అమలు చేయాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వనమాల కృష్ణ అన్నారు. సోమవారం తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కొత్తబస్టాండ్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ రూ.4వేలు, కొత్తగా వారికి పెన్షన్ అమలుచేయాలని అన్నారు. నాయకులు ప్రకాష్, బాలరాజు పాల్గొన్నారు.

సాగుభూములకే రైతు భరోసా

(ఐదో పేజీ తరువాయి)

డిమాండ్ ఉంది. దీంతో ప్రభుత్వం కూడా పదేకరాలలోపు ఉన్న రైతులకే భరోసా అనే నిబంధన పెడుతారా అనేది ఉత్కంఠగా మారింది. మొత్తానికి గత ప్రభుత్వం తరహాలో కాకుండా సాధ్యమైనంత వరకు అనర్హులను ఏరివేసి సాగుభూములకే రైతుభరోసా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడం చర్చనీయాంశంగా మారింది.

పీఎం కిసాన్ పథకం మాదిరిగా రైతుభరోసా

రాష్ట్రప్రభుత్వం రైతుభరోసాకు పీఎంకిసాన్ పథకంలోనే నిబంధనలను అమలుచేయాలని భావిస్తుందని తెలుస్తుం ది. జిల్లాలో పీఎం కిసాన్ పథకం ద్వారా 1,67,359 మంది రైతులు కేంద్రం ఇచ్చే 6వేల చొప్పున పెట్టుబడి సాయాన్ని పొందుతున్నారు. రైతుబంధు పథకం కింద జిల్లాలో 3.04 లక్షల మంది పెట్టుబడిసాయాన్ని పొందుతున్నారు. ఈ లెక్కన పీఎంకిసాన్ పథకంతో పోలిస్తే రైతుబంధు పథకం ద్వారా 1.30 లక్షల మంది అధికంగా పెట్టుబడిసాయాన్ని రాష్ట్రప్రభుత్వ పథకం ద్వారా రైతులు లబ్దిపొందుతున్నారు. కుటుంబంలో ఒకరికి మాత్రమే పీఎంకేనిధి ద్వారా సాయం అందుతుంది. రైతుబంధులో ఎవరి పేరుమీద ఎంత భూమి ఉంటే అంతేసాయం అందిస్తున్నారు. పీఎంకేనిధి నిబంధనలను రైతుభరోసాకు వర్తింపజేస్తే చాలామంది రైతులకు కోత తప్పదని తెలుస్తుంది. పీఎం కిసాన్ నిధి రూల్స్ ప్రకారం వరుసగా రెండేండ్ల కంటే ఎక్కువ సంవత్సరాలు ఐటీ చెల్లిస్తే ప్రభుత్వ సాయానికి అర్హులు కాదనే నిబంధన ఉంది. దీంతో రైతుభరోసాకు కూడా దీన్ని వర్తింపజేస్తే చాలామంది రైతులు నష్టపోవాల్సి వస్తుంది. దీంతో పాటు ప్రభుత్వ ఉద్యోగులు, పింఛన్‌దారులు,ఇంజనీర్లు,వైద్యులు,న్యాయవాదులు, చార్టెడ్ అకౌంట్‌లు తదితర వర్గాలకు పీఎంకే నిధి పథకాన్ని అందించడంలేదు. ఇదేవిధానాన్ని రైతుభరోసాకు వర్తింపచేయాలని ప్రభుత్వం భావిస్తుంది. ఈ నేపథ్యంలో పీఎంకిసాన్ మార్గదర్శకాలలో కొన్నింటినైన అమలుచేసిన సగంమందికి రైతుభరోసా దక్కకుండా పోతుందనే అభిప్రాయం రైతువర్గాల్లో వ్యక్తం అవుతుంది.

ప్రతీ సమస్యకు పరిష్కారం చూపేలా చర్యలు

(ఐదోపేజీ తరువాయి)

ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్‌డీఓ రంగనాథ్‌రావు ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు. కలెక్టరేట్‌కు ఓ వ్యక్తి పురుగుల మందుతో వచ్చాడని పుకార్లుతన సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఓ వ్యక్తి పురుగుల మందుతో కలెక్టరేట్‌కు వచ్చాడని పుకార్లు షీకార్లు చేయడంతో కలెక్టరేట్ వద్ద ఉండే బందోబస్తు సిబ్బందితో పాటు దేవునిపల్లి ఎస్ఐ రాజు అలర్ట్ అయ్యారు. కలెక్టరేట్‌లోని ప్రజావాణి సమావేశపు హల్ వద్ద క్యూలైన్‌లో నిల్చున్న ప్రతి ఒక్కరి వద్ద ఉన్న బ్యాగులను తనిఖీలుచేశారు.అంతేకాకుండా కలెక్టరేట్ గేటునుంచి బ్యాగులతో వచ్చే ప్రతి ఒక్కరిని తనిఖీ చేసిన తర్వాతనే లోపలికి అనుమతించారు. ప్రజావాణి నిర్ణిత సమయం అయి పోయేంత వరకు పోలీసులు అలర్ట్‌గా ఉండే పరిస్థితులు నెలకొన్నాయి.గతంలోను పలు సందర్భాల్లో ఆత్మహత్య యత్నాలు చేసిన సందర్భాలు ఉండడంతో ఇప్పటికే ఒకరిద్దరిని తప్ప సమూహంతో వచ్చేవారిని ముందుగానే గేటు వద్ద విచారించిన తర్వాతనే లోపలికి అనుమతిస్తున్నారు.అయితే సోమవారం చోటుచేసుకున్న పుకార్ల విషయంలో ముందుముందు పోలీసులు ఏం చర్యలు తీసుకుంటున్నారనేది చూడాలి.

మిషన్‌భగీరథ నీరు రావడం లేదని ఫిర్యాదు


ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్న గ్రామస్తులు

పెద్దకొడప్‌గల్, డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బేగంపూర్‌లో 4వ వార్డు ప్రజలు మిషన్ భగీరథ నీరు రావడం లేదని సోమవారం ప్రజావాణిలో తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు మాట్లాడుతూ మిషన్ భగీరథ ప్రారంభం నుంచి తమ కాలనీకి నీరు రావడం లేదని, ఈ విషయంపై చాలాసార్లు మిషన్ భగీరథ అధికారులతో పాటు, ఇతర శాఖలకు చెందిన అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని వాపోయారు. మిషన్ భగీరథ పథకం ప్రారంభం అయిన నుంచి నీరు రాక అవస్థలు ఎదుర్కొంటున్నామని, ఇప్పటికైనా అధికారులు స్పందించి 4వ వార్డు ప్రజలకు నీరు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

అంబులెన్స్ సేవలు ప్రారంభించిన ఎమ్మెల్యే తోట


అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తోట

పెద్దకొడప్‌గల్, డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి): మండల ప్రజలకు అత్యవసర సేవలను అందించేందుకుగాను సోమవారం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావ్ అంబులెన్స్ సేవలు ప్రారంభించారు. ఈ సందర్భంగా తోట మాట్లాడుతూ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో ప్రజలకు ఆరోగ్య పరంగా అత్యవసర సేవలు అవసరం ఉన్న పరిస్థితుల్లో సేవలు అందించేందుకు ప్రభుత్వం ఈ మండలానికి అంబులెన్స్ మంజూరు చేసిందని తెలిపారు. ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద 5 లక్షల నుంచి పరిమితి 10 లక్షలకు పెంచడం జరిగిందని తెలిపారు. అంతేగాక పేదప్రజలు ఎవరైనా ఆసుపత్రులలో చికిత్సలు చేయించుకుంటే సీఎంఆర్ఎఫ్ కింద ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆసుపత్రిలో ఇన్‌చార్జి వైద్యాధికారి ఉండటం వలన ఇబ్బంది అవుతుందని, దీంతో పాటుగానే ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను నింపాలని ఎమ్మెల్యేను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తానని తెలిపారు. అనంతరం వైద్యాధికారి ఉమాకాంత్ ఎమ్మె ల్యేను సన్మానించారు. కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు నాగిరెడ్డి, మల్లప్ప పటేల్, అహ్మద్, డాక్టర్ సంజీవ్, మొగులాగౌడ్, సంతోష్, బస్వరాజ్ దేశాయ్, నాగనాథ్, రాములు, మారుతి పాల్గొన్నారు.

బీర్కూర్‌లో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ


బీర్కూర్‌లో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

బీర్కూర్, డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో సోమవారం పిట్లకృష్ణ మహరాజ్ చేతుల మీదుగా కొచ్చెరిమైసమ్మ టెంట్‌హౌస్, వాటర్‌ప్లాంట్‌కు సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. కృష్ణమహరాజ్ 2025 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించినట్లు రాము తెలిపారు. కార్యక్రమంలో పెర్కరాములు, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

టీఎన్‌జీవోస్ నూతన కార్యవర్గానికి సన్మానం


టీఎన్‌జీవోస్ కార్యవర్గాన్ని సన్మానిస్తున్న బ్యాడ్మింటన్ అకాడమీ సభ్యులు

కామారెడ్డిటౌన్,డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): జిల్లా బ్యాడ్మింటన్ అకాడమి తరఫున సోమవారం టీఎన్‌జీవోస్ జిల్లా నూతన కార్యవర్గమైన జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, కార్యదర్శి నాగరాజు, జిల్లా సహ అధ్యక్షుడు చక్రధర్, కోశాధికారి దేవరాజ్, సాయిలు సన్మానించారు. కార్యక్రమంలో టీఎస్‌సీపీఎస్‌ఈయూ జిల్లా ప్రధానకార్యదర్శి బాణాల భాస్కర్‌రెడ్డి, చేపూరి చంద్రశేఖర్, నర్సింలు, అశోక్, అచ్యుత్‌రావు, మాధవ్‌రావు, నారాయణ, సురేష్, నితిన్, మధుసూధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైలు కింద పడి గుర్తుతెలియని మహిళ మృతి

కామారెడ్డిటౌన్,డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి- ఉప్పల్‌వాయి రైల్వేస్టేషన్ మధ్యలో సోమవారం తెల్లవారుజామున గుర్తుతెలియని మహిళ రైలుకింద పడి చనిపోయిందని రైల్వేపోలీసులు తెలిపారు. మృతురాలి వద్ద ఎలాంటి ఆచూకీ లభించలేదని తెలిపారు.

బాధిత కుటుంబసభ్యులకు పరామర్శ

దోమకొండ, (బీబీపేట) డిసెంబరు 23 (ఆంధ్రజ్యోతి): బీబీపేటకు చెందిన బీఆర్ నాయకులు దేవునిపల్లి శ్రీనివాస్ తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ సోమవారం బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట మాజీ జడ్పీ వైస్‌చైర్మన్ ప్రేమ్ కుమార్, గంగాధర్, నంద కుమార్, దేవరాజు, రాజయ్య, రాజేశ్వర్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, పొట్టయ్య ఉన్నారు.

నేడు రైతు నేస్తం వీడియోకాన్ఫరెన్స్

లింగంపేట, డిసెంబర్ 23 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం రైతునేస్తం వీడియోకాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి అనిల్‌కుమార్ తెలిపారు. రైతులు వరి కొయ్యలను పొలంలో కాల్చడం ద్వారా కలిగే నష్టాలను తెలియజేస్తూ, బయోచార్ వలన కలిగే ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పిస్తారని తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు వ్యవసాయ డైరెక్టర్ గోపి సూచనలు, శాస్త్రవేత్తలు శంకరయ్య, భాస్కర్‌రెడ్డి వివరిస్తారని, అనంతరం రైతులతో చర్చ కార్యక్రమం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

పంటపొలాలకు దారి కల్పించాలని ఫిర్యాదు


అధికారులకు వినతిపత్రం అందిస్తున్న రైతులు

రాజంపేట,డిసెంబరు 23(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని పంటపొలాలకు దారిలేకుండా ప్రైవేట్ వెంచర్లు ఏర్పాటు చేశారని పంటపొలాలకు వెళ్లాలంటే ఇబ్బందిగా ఉందని సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట రాజంపేట గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. తమ పంటపొలాలకు వెళ్లకుండా వెంచర్లు ఏర్పాటు చేయడం తో ఇబ్బందులు పడుతున్నామని, గతంలో ఉన్న దారిని కొనసాగించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో ఆర్ఐ లక్ష్మయ్య సంబంధిత ప్రాంతానికి వెళ్లి వెంచర్‌కు అనుమతులు లేవని, పూర్తివిచారణ అనంతరం ఉన్నతాధికారులకు నివేదిక పంపి తదుపరి చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అధికారులు హామీ ఇవ్వ డంతో రైతులు నిరసన విరమించారు.

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి

శాంతి	- రోటి కప్‌డా రోమాన్స్
దర్శన్	- విడుదల పార్ట్-2
ప్రియా 70	- పుష్ప-2
ప్రియా 35	- బచ్చలమల్లి

బాన్సువాడ

మహేశ్వరి	- పుష్ప-2
వెంకటేశ్వర	- బచ్చలమల్లి

చికెన్ ధరలు



రకం	:	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	120	140	160
వెన్‌కాబ్(కిలో)	:	130	160	190

